

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 2 | మే | 2025 | పేజీలు : 22




# రైతుల కష్టం నేలమట్టం

**భారీ వర్షం ఈదురుగాలులతో వరి పంటకు తీరని నష్టం**

**చేతి కందె దశలో చేజారిన పంట**

**దిక్కుతోచని స్థితిలో రైతాంగం**

**గత మూడు వ్యవసాయ సీజన్లలో కూడా ఇదే పరిస్థితి**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/గణపురం రూరల్ మే 01 మేజర్ న్యూస్: రైతుల కష్టం అకాల వర్షం ఈదుల గాలులతో నేలమట్టమయింది మరో 15 రోజుల్లో పంట చేతికందే సమయంలో చేజారిపోవడంతో రైతాంగానికి దిక్కు తోచని పరిస్థితి ఏర్పడింది. బుధవారం రాత్రి మిగతా 2లో..





## ములుగులో గాలివాన బీభత్సం..


**చెట్లు విరిగిపడి తెగిన విద్యుత్ లైన్లు**

**తెల్లవార్లూ విద్యుత్ కు అంతరాయం**

ములుగు రూరల్, మే 1 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు మండలంలో బుధవారం సాయంత్రం గాలి వాన బీభత్సం సృష్టించింది. బలంగా వీచిన గాలిదుమారంతో మిగతా 2లో..



## మకర, చంద్ర ప్రభ వాహనాలపై శ్రీ భద్రకాళి అమ్మవారు




4 లో

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ గృహాలు ఇస్తాం

మంత్రి శ్రీధర్ బాబు



7 లో



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

రాఘవపట్నంలో నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి



5 లో

## కార్మికుల ఐక్యతకు నిదర్శనం మే డే

రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



2 లో




# ములుగులో గాలివాన బీభత్సం



## కార్మికుల ఐక్యతకు నిదర్శనం మే డే



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మే 0 1, మేజర్ న్యూస్: దేశానికి వెన్నెముక శ్రామిక శక్తియని, వారి అవిశ్రాంత, అంకిత భావానికి ఐక్యత, పోరాటాలకు గుర్తింపుగా కార్మిక దినోత్సవం నిలుస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని (మే 1) పురస్కరించుకొని వరంగల్ నగర పరిధి లక్ష్మీపురం మార్కెట్ లో ఘనంగా నిర్వహించిన మేడే వేడుకల్లో మంత్రి కొండా సురేఖ పాల్గొని కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రపంచ కార్మిక, కర్షక, శ్రామికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, ప్రవీణ్ కుమార్, కార్మిక సంఘాల నాయకులు ,మహిళా, హమాలీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో తెలంగాణ ప్రజాప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందని తెలిపారు.మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని, చికాగోలో ఉన్న కొంత మంది ప్రాణత్యాగం చేసి ప్రపంచంలోని కార్మిక వర్గాలకు కొత్త వెలుగును ప్రసాదించిన రోజని అన్నారు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయం లో ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి చివరకు ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనమన్నారు. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్న పద్ధతిని కార్మికులు పోరాటం ద్వారా సాధించుకున్నారని మంత్రి తెలిపారు.అంతకు ముందు మంత్రి. కలెక్టర్ తో కలసి మార్కెట్ కలియ తిరిగి ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ కూరగాయల వ్యాపారులను ఆడిగి తెలుసుకొ న్నారు. ఈ సందర్భంగా కార్మిక విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని కార్మికులు మంత్రిని వినతి పత్రాన్ని అందించగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

మొదటి పేజీ తరువాయి..

జనం అతలాకుతలం అయ్యారు. ఇళ్లపై రేకులు ఎగిరిపోగా చిరు వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న షాపులు సైతం కొట్టుకుపోయాయి. పలుచోట్ల రోడ్లపై చెట్లు విరిగిపడటంతో విద్యుత్ తీగలు తెగిపోయాయి. ములుగు, వెల్తుర్లపల్లి, లక్ష్మీదేవిపేట, మల్లంపల్లి సబ్ స్టేషన్ల పరిధిలో 38 విద్యుత్ స్తంభాలు విరిగిపోగా, 3ట్రాన్స్ ఫార్మర్లు ఫెయిలయినట్లు అధికారిక లెక్కలు. పిన్ ఇన్సులేటర్లు సైతం దెబ్బతిన్నాయి. ములుగు జిల్లా కేంద్రంలో ఇంటిపై రేకులు ఎగిరిపోయాయి. అదేవిధంగా చెట్ల కొమ్మలు విరిగిపడి పలు ఇండ్లు ధ్వంసమయ్యాయి. భారీ గాలి వీయడంతో బుధవారం సాయంత్రం 7గంటల నుంచి గురువారం ఉదయం వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోగా







ములుగు పట్టణం, ఇతర గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. ఎన్నడూ లేనివిధంగా గాలివాన వచ్చిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. కాగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాత్రి నుంచి గురువారం సాయంత్రం వరకు విద్యుత్ సిబ్బంది శ్రమించి ఒక్కరోజులోనే సరఫరాను పునరుద్ధరించినట్లు డీఈ నాగేశ్వర్ రావు తెలిపారు. సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఇతర అధికారులు కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం సరఫరా తీరు తెన్నులను పర్యవేక్షిస్తూ, పలు సూచనలు చేశారన్నారు. ప్రజల సహకారంతో క్షేత్ర స్థాయిలో ఉండి పునరుద్దరణ పనులు వేగవంతంగా అయ్యేలా శ్రమిస్తున్నామని, ఎక్కడ అంతరాయం ఏర్పడినా వెంటనే స్పందించి సిబ్బంది మరమ్మతు పనులు చేపట్టి విద్యుత్ సరఫరా అందిస్తున్నట్లు డీఈ వెల్లడించారు.

## రైతుల కష్టం నేలమట్టం

మొదటి పేజీ తరువాయి..

సుమారు గంటపాటు ఒకపక్క సుడిగుండ లాంటి ఈదురు గాలులు, మరోపక్క భారీ వర్షం పంటలను ఉక్కిరిబిక్కిరిచేసింది పండు పండి కోతదశలోశలో ఉన్న వరి పంట పూర్తిగా నేలమట్టమై నీళ్లలో తెలియాడింది.





కేవలం ఒక గంటలోనే రైతుల బతుకులు తారు మారయ్యాయి. ఉదయం వెళ్లి తమ వరి పంటలను చూసుకున్న రైతుల కళ్ళు చెమ్మగిల్లాయి. నెలల తరబడి కష్టపడి పండించిన పంట కళ్ళముందే చేతికందకుండా పోవడంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో రైతాంగం ఉక్కిరిబిక్కిరవుతుంది గడిచిన మూడు వ్యవసాయ సీజన్లలో కూడా వరి రైతులకు కలిసి రాలేదు. ప్రతి వ్యవసాయ సీజన్ లోనూ అకాల వర్షాలు రైతాంగానికి శాపంగా మారుతున్నాయి. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్వేతార్కలో యతీశ్వరుల పూజలు

## పాల్గొన్న కూడా చైర్మన్

## కొనసాగుతున్న వసంతోత్సవాలు

వరంగల్ లీగల్:1 మే మేజర్ న్యూస్ (సూర్య): స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి స్వామి 27వ వసంతోత్సవాల్లో భాగంగా గురువారం రెండోవ రోజు పరమాంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి






విచ్చేసిన సందర్భంగా దేవాలయ మర్యాదలతో అర్చకులు, దేవాలయ సిబ్బంది పూర్ణ కలశ మంగళ వాయిద్యాలతో మాధవానంద సరస్వతి స్వామి వారికి స్వాగతం పలికారు. ఈ క్రమంలో దేవాలయంలో నెలకొన్న వివిధ దేవత మూర్తులను దర్శనం చేసుకున్న అనంతరం ప్రధాన దేవాలయంలో స్వామివారికి అభిషేక క్రతువుని స్వయంగా నిర్వహించారు. యతీశ్వరుల పూజ, పాదుకాపూజ నిర్వహించిన అనంతరం భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు.27వ వసంతోత్సవాలను ఏప్రిల్ 30 నుండి మే 4 వరకు నిర్వహిస్తున్న



క్రమంలో గురువారం రెండవ రోజు సందర్భంగా ఉదయం స్వామివారికి క్షీరాన్నము, బెల్లం పానకంతో అన్న సూక్త ప్రత్యేక అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం సరస్వతీ, దక్షిణామూర్తి, హయగ్రీవ మూలమంత్ర పూర్వక విద్యా పాశుపత హోమము, లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవము, మహారాజ దర్బార్ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరాంరెడ్డి, దేవాలయ కార్యకర్తలు, భక్తులు రమాదేవి, సులోచన శ్రీనమ్మ, కవిత, విజయ ,కోటి, ఉమారాణి, ఉమాదేవి, అరుణాదేవి, మహేశ్వరి, విజయలక్ష్మి, తుమ్మ శ్రీనివాస్ ,వరికోల్ సాయి, తేజ, మహేష్ రెడ్డి, పాక పవన్ కుమార్, పాక యశ్వంత్ కుమార్ తదితరులు అన్నదాన నిర్వహణలో తమ సహాయ ,సహకారాలు అందించారు.

# కార్మికుల ఐక్యతకు నిదర్శనం మే డే

## పోరాటంతోనే హక్కులు సాధిస్తాం

## సిఐటియు మండల కన్వీనర్ - తోగిటి బ్రహ్మచారి

## గీసుగొండ మండలంలో ఘనంగా మేడే వేడుకలు

గీసుగొండ మే 1 మేజర్ న్యూస్ (సూర్య): హక్కుల సాధన కోసం కార్మికులు చేసిన పోరాటానికి గుర్తుగా మే డే నిలుస్తుందని సిఐటియు మండల కన్వీనర్ తోగిటి బ్రహ్మచారి అన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా గీసుగొండ మండలంలో సిపిఎం,సిఐటియు ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో సిఐటియు మండల కన్వీనర్ తోగిటి బ్రహ్మచారి జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడు తూ అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు 1886 సంవత్సరంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పెట్టుబడుదారులపై పోరాటం ఫలితంగానే 8 గంటల పని సాధించుకొన్నట్లు తెలిపారు.ఈ పోరాటంలో అనేక మంది కార్మికులు మరణించినట్లు తెలిపారు.ప్రస్తుత కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.కార్మికులకు అనుకూలమైన చట్టాలను బిజెపి ప్రభుత్వం తొలగించిందని,8 గంటల పనిని





12 గంటలకు పెంచుతూ నిర్ణయాలు తీసుకుంటుందని ఆరోపించారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీన దేశంలోని అన్ని కార్మిక సంఘాలు సమ్మె కు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. మండలంలోని కొమ్మాల, విశ్వనాధపురం, అనంతారం, మచ్చాపురం,మణికొండ, వంచనగిరి, గొర్రెకుంట,ధర్మారం,ఉకల్, తదితర గ్రామాల్లో కార్మికులు సిఐటియూ జెండా ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వీరగోని నిర్మల,అనిత,కోల నిర్మల,కవిత, సిఐటియు మండల నాయకులు గోరుకంటి రమేష్,గుండా రమేష్,దూడ మొగిలి,పొన్నం శీను,కంబాల రమేష్, అనిల్,గోదాసి మురళి,బద్రి,సంతోష్,టి జి ఎస్ జి పి యూఎస్ జిల్లా అధ్యక్షుడు ఎండి.ఆలి,స్టేట్ ఆర్గనైజర్ సింగారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో..

కొమ్మాల,విశ్వనాధపురం,గంగదేవి పల్లి గ్రామాల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మే డే జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జక్కుల వెంకన్న,బండి కొమ్మలు,ఐలయ్య, దేవులపల్లి బుచ్చయ్య,వైనాల స్వామి,చల్ల మల్లయ్య,గోనె రాజయ్య, గోనె సంపత్,పొన్నాల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# శంభునిపేట ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బడిబాట ప్రారంభం




వరంగల్ మే 1 మేజర్ న్యూస్ (సూర్య) ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.శారద బాయి అన్నారు.జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు గురువారం ఖిలా వరంగల్ మండలంలోని శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని కోరారు.అనంతరం ప్రధానోపాధ్యాయురాలు శారదాబాయి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే ఉచితంగా యూనిఫామ్,భోజన వసతి,పుస్తకాలు అందిస్తారని పేర్కొన్నారు.కార్యక్రమంలో వీర ఉపేందర్,రఫిక్ హైమద్, రమేష్,లకుపతి, సత్యనారాయణ,వెంకన్న,ఊహ,శ్రీధర్ జకియా,విద్యార్థులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో విజ్ఞాన్ హై స్కూల్ విజయ దుందుభి




గీసుగొండ మే1 మేజర్ న్యూస్ (సూర్య)పదో తరగతి-2025 ఫలితాల్లో తమ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ధర్మారం లోని విజ్ఞాన్ హై స్కూల్ కరస్పాండెంట్ ఎన్.సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.600 మార్కులకు జి.మహేష్ 560,ఎండి సుఫియాన్ 560, ఎం.కౌశిక్ 549,ఏ.పవన్ చంద్ర 509 మార్కులు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు.మిగిలిన విద్యార్థులు 70 శాతంకు పైగా మార్కులు సాధించారని,ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులను అభినందించి సన్మానించినట్లు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్లంబింగ్ సానిటరీ వర్కర్స్ తో న్యాయ సేవా సంస్థ కార్మిక దినోత్సవం



వరంగల్ లీగల్: మే 1 మేజర్ న్యూస్( సూర్య) హనుమకొండ జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో లష్కర్ బజార్ ప్రాంతంలో ప్లంబింగ్ ,సానిటరీ వర్కర్స్ అసోసియేషన్ తో అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. జాతీయ ,రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు కార్మిక సంఘాలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి క్షమా దేశ్ పాండే మాట్లాడుతూ అసోసియేషన్ యొక్క సమస్యలను న్యాయ సేవా సంస్థ దృష్టికి తీసుకొని వస్తే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కొక్కుల కృష్ణయ్య, కార్మిక సంఘ సభ్యులు, ప్లంబింగ్ ,శానిటరీ కార్మికులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థిని అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు



కాటారం, మే 01, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలో వివిధ గ్రామాలలో పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అభినందించారు. దామరకుంట గ్రామంలో ఆకుల పూర్ణచందర్- దేవరాణి దంపతుల కుమార్తె వైష్ణవి మండల కేంద్రంలోని మాంటిసోరి పాఠశాలలో విద్యను అభ్యసించి 586/600 మార్కులు సాధించింది. మారుమూల గ్రామం లో నివసించే వైష్ణవి ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో భూపాల పల్లి జిల్లా మొదటి ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా వైష్ణవి ని మంత్రి శ్రీధర్ బాబు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మన సమాజంలో విద్య ఒకటే మనిషిని గొప్ప స్థానం కల్పిస్తుందని అన్నారు. విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అవరోదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దామరకుంట మాజీ సర్పంచ్ బాసాని రఘువీర్, ఎనగంటి తిరుపతిరెడ్డి, జిల్లాల సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కాటారం, మే 01, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర క్రీడ సాధికారత సంస్థ, జిల్లా యువజన క్రీడల శాఖలు సంయుక్తంగా నిర్వహించే ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు అన్నారు. కాటారం మండల కేంద్రంలోని ట్రైబల్ (బాలురు) గురుకుల పాఠశాల లో ఏర్పాటుచేసిన శిక్షణ శిబిరాన్ని కాటారం ఎస్సై 2 ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాటారం చుట్టుపక్కల గ్రామాలలోని పిల్లలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. 14 సంవత్సరాల లోపు పిల్లలకు వివిధ క్రీడలలో శిక్షణ ఇస్తారని తెలిపారు. ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి 7 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పిల్లలను ఉత్తమ క్రీడాకారులుగా తయారు చేయడానికి వేసవి ఉచిత శిక్షణ కేంద్రాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. తమ పిల్లలను చరవాణి, చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా క్రీడలపై ఆసక్తి కల్పించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. ఆసక్తిగల విద్యార్థులు 9505186112 సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీరస్వామి, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చీమల సందీప్, జనగామ కరుణాకర్ రావు, ఆత్మకూరి కుమారి యాదవ్, రమేష్, ఒలపు శ్రీనివాస్, బండి శ్రీనివాస్, కుమారస్వామి, గోపి, రాజయ్య, అనిల్, అశోక్, పోలీస్ కానిస్టేబుల్ లక్ష్మణ్, హరికుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మకర, చంద్ర ప్రభ వాహనాలపై
# శ్రీ భద్రకాళి అమ్మవారు

హనుమకొండ, మే 0 1 ,మేజర్ న్యూస్ సూర్య: శ్రీ భద్రకాళి అమ్మ వారిని గురువారం ఉదయం మకర వాహనంపై, సాయంకాలం చంద్రప్రభ వాహనంపై ఊరేగింపు జరిపారు. వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు గురువారం మూడవ రోజుకు చేరుకున్నాయి



# గౌరవెల్లి ప్రాజెక్టు కాలువకు భూ సేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయండి

### గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే కోసం భూములిచ్చిన రైతులకు పరిహారాన్ని వెంటనే చెల్లించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

### రెవెన్యూ, నేషనల్ హైవే అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 0 1, మేజర్ న్యూస్ సూర్య: గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ కోసం జిల్లా పరిధిలోని వేలేరు, భీమదేవరపల్లి మండలాల్లో భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ కోసం చేపడుతున్న భూ సేకరణ ప్రక్రియ, పరకాల నియోజకవర్గంలోని గ్రీన్ ఫీల్ హైవే కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లింపు, జాతీయ రహదారుల నిర్మాణ పనులలో పూర్తి చేయాల్సిన వాటిపై హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, నేషనల్ హైవేస్ ప్రాజెక్టు డైరెక్టర్ దుర్గాప్రసాద్, మేనేజర్ సంపత్ రావు, సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఆయా పనులకు సంబంధించిన పురోగతిని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భీమదేవరపల్లి, వేలేరు మండలాల పరిధిలో గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియను మే చివరి నాటికల్లా ప్రాథమిక డిక్లరేషన్ పూర్తి చేయాలని ఆర్డీవో రాథోడ్ రమేష్ ను ఆదేశించారు. అదేవిధంగా గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే లో భాగంగా భూములు కోల్పోతున్న పరకాల, దామెర ,శాయంపేట, ఆత్మకూర్ మండలాల పరిధిలోని గ్రామాల నిర్వాసితులకు వెంటనే పరిహారం చెల్లించాలని ఆర్డీవో నారాయణ ను కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి నిర్మాణ పనులలో భాగంగా ఫీల్ పనులను త్వరగా పూర్తిచేయాలని జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో తహసీల్దార్లు విజయలక్ష్మి, జ్యోతి, వరలక్ష్మి దేవి, జగన్మోహన్ రెడ్డి, సత్యనారాయణ, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# పోషణ లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి, నివారణ చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 1,మేజర్ న్యూస్ (సూర్య):పోషణ లోపాలు ఉన్న పిల్లల గుర్తించి, నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా సంక్షేమ శాఖ లోని అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సంక్షేమ శాఖలో ప్రాజెక్ట్ వారీగా తీవ్ర లోప పోషణ, అతి తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు, వాటి నివారణ చర్యల గురించి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ప్రతి నెల అంగన్వాడీ సెంటర్ లో తీవ్ర లోప పోషణ, అతి తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లలను గుర్తించి మెడికల్ అసెస్మెంట్ జరిగేలా చూడాలని, ఫాలో అప్ చేయాలని మరియు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని, అంగన్వాడీ సెంటర్ నిర్వహణ పరిశుభ్రంగా ఉండాలన్నారు. బాల్య సంరక్షణ మరియు విద్య, ఆక్టివిటీస్, ట్రాకింగ్ ఆఫ్ లెర్నింగ్ లెవెల్స్ 3 -6 సం లోపు పిల్లలో అభిజ్ఞాత్మక అభివృద్ధి జరిగేలా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి ధనమ్మ, మహబూబాబాద్, గూడూరు,తొర్రూరు,మరిపెడ, డోర్నకల్ సిడిపిఓలు శిరీష, నిలోఫర్ డిసౌజా, కమలా దేవీ, ఎల్లమ్మ, లక్ష్మి పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ గోపికృష్ణ, సఖీ వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ శ్రావణి, వుమెన్ ఎంపవర్మెంట్ అధికారి మహేశ్వరీ, హబ్ కో ఆర్డినేటర్ మరియు చైల్ లైన్ కోఆర్డినేటర్ వీరన్న,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు సన్మానం



వెంకటాపురం నూగూరు, మే 1 సూర్య మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షఫలితాలలో వెంకటాపురం మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన పదో తరగతి విద్యార్థులను, ప్రధానోపాధ్యాయులు, తల్లి దండ్రులను గురువారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క సన్మానించారు. ఈ కార్యక్రమానికి వెంకటాపురం పాఠశాల నుండి అత్యధిక మార్కులు సాధించిన గుడి మెట్ల సరిత (570), లక్ష్మి ప్రసన్న (569), శ్రీజల్ (569), రోహిత్ (553) లతో పాటు పలువురు విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్, శేషనరసింహరావు, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ , మే 0 1, మేజర్ న్యూస్ సూర్య:మాదక ద్రవ్యాల నియంత్రణకు అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.గురువారం కలెక్టరేట్లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్ తో కలిసి జిల్లాస్థాయి నార్కో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల ప్రాంగణా లలో విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల పట్లఅవగాహనకార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని రవాణా శాఖలైన రైల్వే ,బస్సు స్టాండ్స్ ప్రాంతాల్లో తరచూ పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు రోడ్ల పైన చిన్న చిన్న గుంతలను పూడ్చి , హెచ్చరిక బోరడ్స్ ఏర్పాటు చేయాలని , హైవేలలో స్పీడ్ కంట్రోల్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, హైవేలలో రోడ్లకు ఇరువైపుల బ్లాక్ స్పాట్స్ ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు..పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు పదార్థాల రవాణా లో పెట్రోలింగ్ చేయాలని ,స్కూల్స్కాలేజీల లోని విద్యార్థిని విద్యార్థుల ప్రవర్తనను అనునిత్యం తల్లిదండ్రులు టీచర్స్ ,ప్రధానోపాధ్యాలు గమనించాలని తెలిపారు. జూనియర్,డిగ్రీకాలేజీ లలో మత్తుకు బానిస అయితే కలిగే పరిణామాలను విద్యార్థులకు అవగాహన కల్పించాలని డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. సమావేశంలో డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డిఓ ఉమారాణి, ఏసీపీ లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 4న నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు



**జిల్లాలో 11పరీక్షా కేంద్రాలు**

**పరీక్ష రాయనున్న అభ్యర్థులు 4680**

**పరీక్ష సమయం మధ్యాహ్నం 2 నుండి 5గంటల వరకు**

**పరీక్ష కేంద్రాలలోనికి అనుమతి ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1:30 వరకు**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 0 1, మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్ష ను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్, విద్య, ఆర్టీసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య, పోస్టల్, తదితర శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహణ, చేయనున్న ఏర్పాట్లు, భద్రత, తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన నీట్ పరీక్ష నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో నీట్ పరీక్షకు 11 పరీక్షా కేంద్రాలను కేటాయించడం జరిగిందని, పరీక్షను 4680 మంది అభ్యర్థులు రాయనున్నారని అన్నారు. పరీక్షా కేంద్రాలలోనికి ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 అనుమతిస్తారని పేర్కొన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కోరారు. 1:30 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేస్తారని, ఆ తరువాత పరీక్ష కేంద్రాలలోనికి అభ్యర్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరని పేర్కొన్నారు. ఈ పరీక్ష 4వ తేదీన ఆదివారం .మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకూ జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, బయోమెట్రిక్ హాజరు ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. నీట్ పరీక్ష నిర్వహణలో జిల్లాలో ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తమ వెంట తీసుకు రావద్దని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో లేటెస్ట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఉండాలని, అదనంగా మరొక ఫోటోను వెంట తెచ్చుకోవాలన్నారు. అదేవిధంగా అభ్యర్థులు లేటెస్ట్ ఫోటో ఉన్న ఐడి ప్రూఫ్ లను తెచ్చుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. వి.గణేష్, అదనపు డీసీపీ రవి, నీట్ పరీక్ష సిటీ కోఆర్డినేటర్, పరీక్ష కేంద్రాల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల

# నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి

గోవిందరావుపేట, మే1 ( మేజర్ న్యూస్ సూర్య) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) ఆదేశించారు. గురువారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం రాఘవపట్నంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రిఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిర్మించుకుంటున్న పొన్నం రవీందర్, దనసరి లింగయ్య, కృష్ణవేణి, కోరం రాంమోహన్ లతో మాట్లాడారు. ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, రెండవ దఫా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజాప్రభుత్వానికి లేదని, రాబోయే నాలుగేళ్ల గూడులేని ప్రతీ పేదోడికి ఇళ్లు నిర్మించాలని కోరారు. ప్రతీ దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్లో నమోదు చేయబడతాయని తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క బోర్ వెల్ ను ప్రారంభించారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత కొలువులు సాధించి పుట్టిన ఊరికి, తల్లిదండ్రులు, గురువులకు పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం విడుదల చేసిన పదవతరగతి ఫలితాల్లో జిల్లా వ్యాప్తంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను గురువారం ములుగు కలెక్టరేట్ లో కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి మంత్రి సన్మానించారు. రాష్ట్రస్థాయిలో ములుగు జిల్లా 97.63శాతంతో 8వస్థానంలో నిలువడం అభినందనీయమన్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో మొదటి స్థానంలో నిలిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఆస్తి ఉంటే గుంజుకునే అవకాశం ఉంటుందని, విద్యను ఎవరు గుంజుకునే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి ఇప్పటికే జిల్లాలోని 10పాఠశాలలకు 100 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, ఏఐ పరిజ్ఞానంతో విద్యా బోధన జరుగుతోందని, రానున్న రోజులలో జిల్లాలోని మరికొన్ని పాఠశాలలకు 150 కంప్యూటర్ లను అందచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడడం తనను ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు. ఎంత చదివినా విద్యకు ముగింపు లేదని తాను సైతం ఇప్పటికీ మంత్రి హోదాలో ఉన్నప్పటికీ విద్యను అభ్యసిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించి శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని, ఎంఈవోలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గోవిందరావుపేట మండల కేంద్రంలో సీడీపీవో శిరీష ఆధ్వర్యంలో శారీరక వికలాంగులు భూక్య శిల్ప, కబ్బాక లక్ష్మయ్యలకు బ్యాటరీ ట్రై సైకిళ్లను మంత్రి సీతక్క పంపిణీ చేశారు. వికలాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్ళాలని, శ్రమిస్తే సాధించలేనిదేదీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా కార్మిక శాఖ అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు పరిశుభ్రమైన తాగునీరు ను సరఫరా చేయాలి

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా సాగేలా చర్యలు చేపట్టాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 0 1, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని ప్రతి గ్రామం, ఆవాసాలకు పరిశుభ్రమైన తాగునీరును సరఫరా చేయాలని అందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో తాగునీటి సరఫరా,



ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, రాజీవ్ యువ వికాసం పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సంబంధిత శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట్ల అద్దె ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. జీడబ్ల్యూఎంసి పరిధిలో కూడా తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. గ్రామాలు, ఆవాసాలలో తాగునీరు సరిగా సప్లై అవుతుందా లేదా అనేది చూడాలన్నారు. నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని, క్లోరినేషన్ సరిగ్గా జరిగే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలన్నారు. పరిశుభ్రమైన తాగునీటిని సరఫరా చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల అంశంపై కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు వేగవంతమైన చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు వేగంగా చేయాలని పేర్కొన్నారు. ఆయా గ్రామాల లబ్ధిదారుల జాబితాను ఆన్లైన్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో బేస్మెంట్ దశకు వచ్చిన లబ్ధిదారులకు బిల్లు చెల్లింపు కోసం ఆన్లైన్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సంఖ్యను శుక్రవారం రోజునే గ్రామాల వారీగా అధికారులు అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ జాబితాను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఎంపిక చేసిన గ్రామాలలో లబ్ధిదారుల వివరాలను అందజేస్తే అందుకు సంబంధించి ప్రొసీడింగ్స్ ను ఇవ్వనున్నట్లు తెలిపారు. చేయూత పింఛన్లు, రాజీవ్ యువ వికాసం పై



కలెక్టర్ మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక జాబితా ఈ నెల 10వ తేదీ నాటికి పూర్తి కావాలాన్నారు. జాబితా లోని లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ను చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి రవీందర్, డిపిఓ లక్ష్మి రమాకాంత్, మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేశం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి మురళీధర్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీలత, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ప్రేమకళ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎంపీడీవోలు,ఎంపీవోలు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఏసిపి తిరుపతి




గీసుగొండ మే1మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలో బ్యాంక్ ప్రధానకూడళి వద్ద గీసుగొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి గీత -లక్ష్మీనారాయణ దంపతుల సౌజన్యంతో స్థానికులు కత్తి హేమలత -వెంకటేశ్వర్లు దంపతులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మామునూరు ఏసిపి తిరుపతి,గీసుగొండ సిఐ మహేందర్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసిపి తిరుపతి మాట్లాడుతూ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ తాను పుట్టిన గ్రామం కోసం పలు సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి,రజిత,పొగాకు కిష్టయ్య,రమ,ముల్క స్రవంతి,కోల రజని,పసుల శివన్నారాయణ,దేవేందర్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం కుల గణన ప్రకటన కాంగ్రెస్ విజయం

### స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు రడపాక డానియల్



జఫర్ గడ్, మే 1మేజర్ న్యూస్ సూర్య:దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ నాయకత్వంలో కుల గణన కోసం చేస్తున్న పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగవచ్చి జనగణనలో కులగణన చేస్తామని ప్రకటించడం కాంగ్రెస్ విజయమని స్టేషన్ఘన్ ఘనాపూర్ నియోజకవర్గ నాయకులు రడపాక డానియల్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రంలో కుల గణన నిర్వహించి పునాదులు వేసిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు కాలయాపన చేయకుండా త్వరితగతన కుల గణనను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.



## శ్రమ దోపిడి నిర్మూలనకు కార్మికులు ఐక్యంగా పోరాడాలి

### టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి.కిరణ్ కుమార్

### టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవం

వరంగల్ మే 1 మేజర్ న్యూస్ (సూర్య): అన్ని రకాలుగా శ్రమదోపిడికి గురి అవుతూ పనికి తగ్గ వేతనం లభించక వెట్టిచాకిరి చేస్తున్న కార్మికులు కనీస వేతనాల కోసం ఐక్యంగా పోరాడాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్ అన్నారు.గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకొని టీఎస్ యుటిఎఫ్ వరంగల్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ ఉద్యమ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ నాడు ఎనిమిది గంటల పని కోసం జరిగిన పోరాటమే ఉద్యమంగా మారి మేడే గా మారిందని అన్నారు. అన్ని రకాలుగా సమాజంలో దోపిడీకి గురవుతున్న కార్మికులకు న్యాయం చేయడానికి కార్మిక చట్టాలను సవరించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు .ఇంకా ఈ కార్యక్రమంలో పూర్వ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్ధొ వెంకటరెడ్డి, టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు,పెండెం రాజు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సుజన్ ప్రసాదరావు, వరంగల్ జిల్లా కోశాధికారి రవూఫ్ ,జిల్లా కార్యదర్శులు సిహెచ్ లింగారావు,సిఎస్ఆర్ మల్లిక్,కే సదానందం, కుమారస్వామి, టీవీ సత్యనారాయణ,గుండు కర్ణాకర్ ,పాక శ్రీనివాస్,టీవీ సత్యనారాయణ,పూసల కుమార్ స్వామి ,తిరుపతి,కే సదానందం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి శర్మ పదవీ విరమణ

### ఆలయ వర్గాల ఆధ్వర్యంలో సన్మానం

కాళేశ్వరం మే 1 (మేజర్ న్యూస్ సూర్య) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరా దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకుడిగా విధులు నిర్వహించిన త్రిపురారి కృష్ణమూర్తి శర్మ బుధవారం పదవీ విరమణ పొందారు. ఆయన గతంలో ఆలయ అర్చక విధుల్లో వివిధ హోదాలో కొనసాగారు. ప్రధాన అర్చక హోదాలో పదవి విరమణ పొందిన సందర్భంగా గురువారం ఉదయం 11 గంటలకు దేవస్థానం కళ్యాణ మంటపం వద్ద ఆలయ వర్గాల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ .మహేష్, పర్యవేక్షకులు బుర్రి. శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కామెడీ శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపిటీసీ రేవెల్లి మమతా నాగరాజ్ ,మాజీ సింగల్ విండో చైర్మన్ వామన్ రావు, దేవస్థానం మాజీ చైర్మన్ గుడాల శ్రీనివాస్, మాజీ ధర్మకర్త దేవడా శ్యామసుందర్, తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో జిల్లా టాపర్ గా నిలిచిన దామరకుంట విద్యార్థిని వైష్ణవి



కాటారం, మే 01, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో భూపాల్ పల్లి జిల్లా టాపర్ గా కాటారం మండలం దామరకుంట గ్రామా నికి చెందిన ఆకుల వైష్ణవి జిల్లా టాపర్గా నిలిచింది. పదవ తరగతి ఫలితాల్లో 586/600 మార్కులు సాధించి తన ప్రతిభ కనబరిచింది. దామరకుంట గ్రామానికి చెందిన ఆకుల పూర్ణచందర్-దేవరాణి కుమార్తె ఆకుల వైష్ణవి 586 మార్కులతో టాపర్ గా నిలిచింది. వైష్ణవి కాటారం మండల కేంద్రంలోని మాంటిసోరి పాఠశాలలో విద్య అభ్యసిస్తున్నది . ఈ విషయం తెలిసిన కాటారం, దామరకుంట గ్రామానికి చెందిన విద్యావేత్తలు, మేధావులు, రాజకీయ నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# కామ్రేడ్ లక్ష్మయ్య కు ఘన నివాళి

### కమ్యూనిస్టు కుటుంబాలకు అరుదైన గౌరవం

### లక్ష్మయ్య స్మారక స్తూపం ఎదుట అరుణ పతాకావిష్కరణ

నెక్కొండ మే 1: పీడిత తాడిత శ్రామిక వర్గాల కోసం కమ్యూనిస్టులు చేసిన త్యాగాలు మరవలేనివని, ఎందరో నాయకులు భౌతికంగా దూరమైన వారిని స్మరిస్తూ వారి కుటుంబాలకు ఇప్పటికీ సమాజంలో అరుదైన గౌరవం లభిస్తున్నదని సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ఏఐటిఈసి జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, ఎంసీపీఐ మండల కార్యదర్శి గాజుల వెంకటయ్య, బీఆర్ఎస్







మండల నాయకులు మారం రాము, ఈదునూరి వెంకన్న, తెలంగాణ గిరిజన రత్న వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ అన్నారు.నెక్కొండ మండల కేంద్రంలో స్థానిక జిపిఎస్ పాఠశాల ఎదురుగా కమ్యూనిస్టు దివంగత నేత కామ్రేడ్ బూరుగుపల్లి లక్ష్మయ్య స్మారకస్తూపం ఎదుట అరుణ పతాకాన్ని ఎగురవేసి దివంగత కమ్యూనిస్టు నేత లక్ష్మయ్యకు ఘన నివాళులు అర్పించారు. నెక్కొండ మండలంలో అన్ని కమ్యూనిస్టు పార్టీలు, అనుబంధ ట్రేడ్ యూనియన్ల నాయకులు లక్ష్మయ్య సేవలను స్మరించి ఎందుకు ఒకే వేదికను పంచుకోవడం అద్భుతమైన ఘట్టమన్నారు. విభిన్న సిద్ధాంతాలు ఉన్నప్పటికీ పీడిత వర్గాల పక్షాన తుది శ్వాస విడిచే వరకు పోరాడిన




లక్ష్మయ్య సేవలను స్మరించేందుకు ఒక వేదిక పైకి రావడం తమకు ఆనందంగా ఉందన్నారు. మూడు దశాబ్దాలు గడిచినప్పటికీ శ్రామిక వర్గాల గుండెల్లో బూరుగుపల్లి లక్ష్మయ్య చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సిఐటియు మండల అధ్యక్షులు భూక్య నరేశ్ ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, నాయకులు మదార్ కృష్ణ ,భస్క శ్రీను, మోహన్ బిర్రు రమేష్, దేవేందర్, హైమ, సూరమ్మ, ఉపేంద్ర, సబిత, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సిపిఐ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు, గుమస్తా సంఘం నాయకులు, భావన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మార్త మధుసూదన్,సురేష్,కందిక వెంకన్న, లక్ష్మణ్ ,రాజు, సొసైటీ మాజీ చైర్మన్ , బిఆర్ఎస్ నాయకులు మారం రాము, ఈదునూరి వెంకన్న, ఎంసీపీఐ మండల నాయకులు జల్లి బుచ్చయ్య, గాజుల వెంకటయ్య ,సొల్లేటి రామబ్రహ్మం, ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాస్ నాయక్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జిలుగా ప్రణయ, ప్రసీద, లాడే రాజు ఎంపిక







వరంగల్ లీగల్: 1 మే: మేజర్ న్యూస్ (సూర్య) ఇటీవల నిర్వహించిన జూనియర్ సివిల్ న్యాయమూర్తుల ఎంపిక పరీక్షల్లో నర్సంపేటకు చెందిన అంబటి ప్రణయ, హనుమకొండ కు చెందిన గంగిశెట్టి ప్రసీద,లాడే రాజు లు ఎంపికయ్యారు. జూనియర్ సివిల్ న్యాయమూర్తుల ఎంపిక ఫలితాలను రాష్ట్ర హైకోర్టు బుధవారం వెల్లడించింది. వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన అంబటి ప్రణయ 2023లో న్యాయవాదిగా నమోదు చేసుకొని ప్రాక్టీస్ చేస్తూ తొలి ప్రయత్నం లోనే జూనియర్ సివిల్ న్యాయమూర్తిగా ఎంపికయ్యారు. అంబటి వెంకన్న విజయ దంపతుల ఏకైక కుమార్తె ప్రణయ, సీనియర్ న్యాయవాది పూస శ్రీనివాస్ వద్ద జూనియర్ గా ప్రాక్టీస్ చేస్తున్నారు. అమ్మ నాన్నల ఆశయ సాధన కోసం తాను న్యాయమూర్తి ఎంపిక కొరకు సాధన చేశానని, తన భర్త కాజీపేట ఎస్సై లవన్ కుమార్ ప్రోత్సాహంతో విజయం సాధించానని అంబటి ప్రణయ తెలిపారు. కాగా హనుమకొండ కు చెందిన వ్యాపారి గంగిశెట్టి హరినాథ్ కుమార్తె ప్రసీద హనుమకొండ లో సీనియర్ న్యాయవాది కెవికె గుప్తా వద్ద గత మూడేళ్లుగా జూనియర్ న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారు. తల్లిదండ్రులు, తన సీనియర్ న్యాయవాది కెవికె గుప్తా సహకారంతో తాను జూనియర్ సివిల్ న్యాయమూర్తిగా విజయం సాధించానని గంగిశెట్టి ప్రసీద తెలిపారు.హనుమకొండ కు చెందిన లాడే రాజు టైపిస్టుగా ఎంపికై 2016 నుండి కరీంనగర్ కోర్టులో పనిచేస్తూ హనుమకొండ కు బదిలీపై వచ్చి ప్రస్తుతం ఫ్యామిలీ కోర్టులో టైపిస్టుగా సేవలు అందిస్తున్నారు. జూనియర్ సివిల్ న్యాయమూర్తిగా సర్వీస్ కోటాలో ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల పలువురు సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

# పరకాల మున్సిపాలిటీ లో ఘనంగా మే డే వేడుకలు




పరకాల, మే 0 1, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపాలిటీలో గురువారం మేడే సందర్భంగా ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యక్షులు బొచ్చు ఐలయ్య, ఉపాధ్యక్షులు మంద మహేష్ మున్సిపాలిటీ జవాన్ , సెక్రటరీ పసుల సారయ్య , డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు మడికొండ ప్రమోద్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి కోయిల సుమన్ , అధ్యక్షులు గుర్రం సరోజన తదితరులు పాల్గొన్నారు.




# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ గృహాలు ఇస్తాం

## మంత్రి శ్రీధర్ బాబు

కాటారం, మే 01, మేజర్ సూర్య న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు ఇస్తామని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం కాటారం మండలం ధన్వాడ గ్రామంలో బొడిగె భాగ్య, చేకూర్తి పావని, ఆత్కూరి దుర్గ, పార్టీ పల్లవి ఇందిరమ్మ గృహ భూమి పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి శ్రీధర్ బాబు హాజరై మాట్లాడుతూ మంథని నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు మొదటి విడతలో 1733 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలను ఎంపిక చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ కార్యక్ర మాన్ని మొదలు పెట్టి దిగ్విజయంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ని రుపేదలు ఇల్లు కట్టుకోవాలని కన్న కలలు గత 10 సంవత్సరాలలో నెరవే రలేదని తెలియజేశారు. ఆనాటి ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం చేయలేదని, ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురు చూశారని, అలాంటి వారిని దృష్టిలో పెట్టుకొ ని ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఇంటి స్థలాలు ఉండి ఇండ్లు లేని వారిని ఎంపిక చేశామని మంత్రి వివరించారు. ఇండ్ల నిర్మాణాలను సబ్ కలెక్టర్ నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. నిర్మాణంలో ఎప్పటికప్పుడు ఇండ్ల ప్రగతి ఫోటోలు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, తప్పుడు ఫోటోలు పోస్ట్ చేస్తే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఏఐ ద్వారా పరిశీలించి తగు చర్యలు తీసుకుం టామని సూచించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గృహ నిర్మా ణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం 400 నుండి 600 ఎస్ఎఫ్టి వరకు పరిమితి ఉందని, కొలతలు పెంచడానికి అవ కాశం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కులగణన కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేసామని తెలిపారు. ఎన్ని విమర్శలు ఎన్ని అడ్డంకులు కల్పించిన ఆలోచన చేసిన విధంగా ప్రభుత్వం లెక్క చేయక, ఎలాంటి ఇబ్బంది జరగకుండా ప్రజా స్వామ్యబద్ధంగా నిర్వహించి దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. సర్వేను అడ్డుకోవాలని చూసిన వాళ్ళు లబ్దిపొందాలని చూడటం అవివే కమని ఆయన స్పష్టం చేశారు. సర్వే కార్యక్రమం విజయవంతంగా ముగిసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశ వ్యాప్తంగా సర్వే చేయుటకు సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామస్థులను పిల్లలను ఎక్కడ చదివిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను హైదరాబాద్, ఢిల్లీకి పంపిస్తానని తెలిపారు. బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే విధంగా పెద్ద ఎత్తున అవగహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణశాఖ పిడి లోకిలాల్, డిఆర్డిఓ నరేష్, డిపిఓ వీరభద్రయ్య, గృహ నిర్మాణ శాఖ ఏఈ రాయలింగు, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు ఎంపీఓ వీరస్వామి మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు లేకుంటే సమాజ నిర్మాణం ఉండదు

## టెన్త్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించిన మంత్రి

ములుగు ప్రతినిధి, మే 1 (మేజర్ న్యూస్ సూర్య) :ఉపాధ్యాయులు లేకుంటే సమాజ నిర్మాణం ఉండదని, జీవితంలో జ్ఞానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తూ మార్కులు సాధించడం పట్ల రాష్ట్ర మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత కొలువులు సాధించి పుట్టిన ఊరికి, తల్లిదండ్రులు, గురువులకు పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం విడుదల చేసిన పదవతరగతి ఫలితాల్లో జిల్లా వ్యాప్తంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను గురువారం ములుగు కలెక్టరేట్ లో కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి మంత్రి సన్మానించారు. రాష్ట్రస్థాయిలో ములుగు జిల్లా 97.63శాతంతో 8వస్థానంలో నిలువడం అభినందనీయమన్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో మొదటి స్థానంలో నిలిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఆస్తి ఉంటే గుంజుకునే అవకాశం ఉంటుందని, విద్యను ఎవరు గుంజుకునే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి ఇప్పటికే జిల్లాలోని 10పాఠశాలలకు 100 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, ఏఐ పరిజ్ఞానంతో విద్యా బోధన



జరుగుతోందని, రానున్న రోజులలో జిల్లాలోని మరికొన్ని పాఠశాలలకు 150 కంప్యూటర్ లను అందచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడడం తనను ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు. భవిష్యత్తులో జీవనోపాధి కోసం ఉపయోగపడే కోర్సులను విద్యార్థులు ఎంచుకోవాలని, ప్రతి ఒక్కరికి ఆత్మవిశ్వాసం అవసరం అన్నారు.



ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా పాఠశాలలకు ఫీజులు చెల్లించడంలో ఇబ్బందులకు గురవుతున్నారని, పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల తమ పిల్లలను పంపించాలని అన్నారు. ఎంత చదివినా విద్యకు ముగింపు లేదని తాను సైతం ఇప్పటికీ మంత్రి హోదాలో ఉన్నప్పటికీ విద్యను అభ్యసిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించి శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని, ఎంఈవోలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలుంటాయి

### కొనుగోలు కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలి

### ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### సాధారణ ప్రసవాలను మరింత పెంచాలి

### జనగామజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



స్టేషన్ ఘనపూర్(చిల్పూర్),మే01, మేజర్ న్యూస్(సూర్య):ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలుఅందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగామ జిల్లాలోని చిల్పూర్ మండల పరిధిలోని అలాగే రాజవరం గ్రామంలో ఎంపీసీఎస్, ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతాన్ని, సంబంధిత కొనుగోళ్ల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కేంద్రాల్లో కల్పించిన మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతులు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తేమ శాతం రాగానే, కాంటాలు త్వరగా పూర్తిచేసి, వేగవంతంగా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఎక్కువ రోజుల వరకు కేంద్రాల్లోనే నిల్వ చేయకూడదని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోళ్ల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, ఓపీఎంఎస్ లో వెంట వెంటనే వివరాలను నమోదు చేయాలని సూచించారు.అలాగే తూకంలో ఎటువంటి తేడాలు రాకుండా సరైన విధంగా నిర్వహించాలన్నారు. కేంద్రాల్లో గన్ని సంచులు, తాడిపత్రిలను అందుబాటులో ఉంచాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా, పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. . దాన్యం రవాణాకు సరిపడా వాహనాలను, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల వద్దనే ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలని, తేమ శాతం, మట్టి గడ్డలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు.అనంతరం స్థానిక మండలంలోని మల్కాపూర్ గ్రామ పంచాయతీలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, పీహెచ్సీలో నిరుపేదలకు అందుతున్న వైద్య సేవలపై ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, ఓపీ రిజిస్టర్ లను, ఔషధాల నిల్వల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అలాగే వైద్య సిబ్బందితో మాట్లాడి, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.పేద ప్రజల వైద్య సేవల నిమిత్తం గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు వైద్యులు, నర్సులు ప్రతిరోజూ అందుబాటులో ఉండాలని సూచించారు.ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వేసవి దృష్ట్యా దవాఖానాలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు.సాధారణ ప్రసవాలను మరింతగా పెంచాలని, ఆరోగ్య కేంద్రంలో, అలాగే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలు వడదెబ్బకు గురికాకుండా విస్తృత అవగాహన కల్పించాలని, మండల పరిధిలో గల (8) ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించాలని, రిజిస్టర్ లను సరైన విధంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మాధవీ లత, తహసీల్దార్ సరస్వతి, ఎంపిడిఓ శంకర్ నాయక్, ఎంపీఓ మధుసూదన్, ఎంఏఓ నజీరుద్దీన్, ఏపీఎం రమేష్, వైద్యాధికారి కుషాలి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### -నీట్ పరీక్షకు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మే 1, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలనిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను సూచించారు.మే 4న జరగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్–2025 కు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలనుజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ తో కలిసి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మే 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నీట్–2025 పరీక్ష జరగనున్నట్లు పేర్కొన్నారు.జిల్లా నుంచి (513) మంది విద్యార్థులు ఈ నీట్ పరీక్షకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. (3) అబ్జర్వర్లతో పాటు (46) మంది ఇన్విజిలేటర్స్ అందుబాటులో ఉంటారన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, కుర్చీలు లైటింగ్, ఫ్యాన్లను సమకూర్చాలన్నారు. అలాగే తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు.సీసీ కెమెరాల పనితీరును సరిచూసుకోవాలని, ఏవైనా పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాల పనితీరు బాగోలేకుంటే కొత్తవి బిగించాలన్నారు .నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలన్నారు. భద్రత దృష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద గస్తీ పటిష్టంగానిర్వహించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలని, ఆరోగ్య శాఖ సిబ్బంది, సరిపడా ఔషధాలు అందుబాటులో ఉండాలని తెలిపారు.ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేశాకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట అదనపు ఎస్పీ తిరుపతి రావు, మహబూబాబాద్ ఆర్డీఓ కృష్ణవేణి, విద్యా శాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, కాలేజి ప్రిన్సిపాల్ జాక్విరన్, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ ముకేశ్, మెడికల్, ఫైర్,ఎన్.పి.డి.సి.ఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, మే 0 1, మేజర్ న్యూస్ సూర్య: వేసవి ఉచిత క్రీడా శిబిరాలను చిన్నారులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా యువజన, క్రీడాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలను గురువారం జిల్లా కేంద్రంలోని ఓ సిటీ స్టేడియంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు తమకు నచ్చిన క్రీడా అంశాన్ని ఎంపిక చేసుకొని అందులో రాణించాలన్నారు. మే 1 నుండి జూన్ 6 వరకు జరిగే వివిధ క్రీడా అంశాల్లో కోచ్లు, సీనియర్ క్రీడాకారులు పర్యవేక్ష ణలో మెలకువలు నేర్చుకొని ఆటలో రాణించాలన్నారు. అనంతరం శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 10 గ్రామీణ ప్రాంతాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నేటి నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ క్రీడా శిక్షణలతో పాటుగా అర్బన్ (పట్టణ) ప్రాంతాలకు సంబంధించిన పిల్లలను కూడా క్రీడారంగంలో ప్రవేశం కల్పించి అటు శారీరకంగా ఇటు మానసికంగా దృఢంగా ఉండేలా తయారు కావాలనే ఉద్దేశంతో స్థానిక ఓ సిటీ స్టేడియంలో ఒలంపిక్లో గుర్తింపు ఉన్న ఖోఖో, క్రికెట్ మరియు జూడో క్రీడా అంశాల్లో కోచ్లు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని, క్రీడల ద్వారా కలిగే ప్రయోజనాలు , ఉద్యోగ అవకాశాలు






పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. వేసవి సెలవులలో ఉన్న సమయాన్ని సక్రమమైన ప్రణాళికతో క్రీడలలో చేరాలన్నారు. ఈ సందర్భంగా అర్బన్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల శిక్షకులకు క్రీడా సామగ్రిని జిల్లా కలెక్టర్ గారి చేతుల అందజేశారు. కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్య వాణి, తహసీల్దార్ ఇక్బాల్, ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాష్ యాదవ్, ఓయాసిస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ పరంజ్యోతి , జెఎన్టియు స్పోర్ట్స్ బోర్డ్ కన్వీనర్ దిలీప్ జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ సంజీవ్ , క్రీడాకారులు తల్లిదండ్రులు వాకర్స్ పాల్గొన్నారు.

# ఐక్యతకు నిదర్శనం మేడే



వర్ధన్నపేట మేజర్ న్యూస్ సూర్య మే.1: కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందనీ వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం మే డే కార్మికుల ఐక్యత, పోరాటా లకు నిదర్శనంగా నిలుస్తుందనీ సేటు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల సాంబయ్య అన్నారు. గురువారం కార్మికుల దినోత్సవ సందర్భంగా వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట సిఐటి జెండా ఎగరవేసి మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19వ శతాబ్దంలో పరిశ్రమల్లో పని చేసేందుకు అసంఖ్యాకంగా కార్మికుల అవసరం ఏర్పడి పెట్టుబడి దారులు శ్రామికులతో బానిసల్లాగా పని చేయించి అధికా లాభాలు పొందుతు కనీస వసతులైన తిండి, బట్ట, నివాసం వంటివి కల్పించకుండా కనీసం రోజుకు 16 నుంచి 20 గంటలు పని చేయించేవారనీ పని స్థలాల్లో సరైన గాలి, వెలుతురు ఉండేవి కావు దాంతో కొందరు కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయే పరిస్థితికి భిన్నంగా శ్రమ దోపిడీ నుంచి బయటపడేందుకు కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించుకున్న రోజే మే డే అన్నారు. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ ఎనిమిది గంటల పని దినం అమల్లోకి రావడంతో జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం అన్నారు.మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో ఉన్న కొంత మంది ప్రాణత్యాగం చేసి ప్రపంచంలోని కార్మిక వర్గాలకు కొత్త వెలుగును ప్రసాదించిన రోజు అని పేర్కొన్నారు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయం లో మేమూ మనుషులమే...మా శక్తికి కూడా పరిమితు లుంటాయి..ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి చివరకు ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనమన్నారు. 1920 లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటి నుం చే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. 1923 లో మొదటిసారిగా భారత దేశంలో మే డేను పాటించారు. అప్పటి నుంచి ప్రతి యేడు కార్మికులు ఐక్యంగా మే డేను పాటిస్తున్నారు. అ సంఘటిత రంగంలో అయితే ఇది మరింతగా విస్తరించింది. ప్రభుత్వాలు కాంట్రాక్టు, పార్ట్టైం ఉద్యోగాల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్ విధానంలోనూ కార్మిక చట్టాల నియమాలు అమలు కావడం లేదు. పైగా ప్రభుత్వ రంగంలో పనిచేసే ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తూ కాంట్రాక్టీరణ చేపడుతున్నారు. ప్రైవేటీకరణ పెరిగి న కొద్దీ సర్వీసు భద్రత తగ్గుముఖం పడుతోంది. ఫలి తంగా శ్రమదోపిడీ పెరుగుతోంది. ప్రపంచీకరణ వల్ల వందల సంవత్సరాల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా నేడు అమలుకు నోచుకోవడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సేటు మండల అధ్యక్షుడు తుమ్మల విజయకుమార్, విలాసారపు కుమారస్వామి, గాయల కుమార్, మల్లెపాక బాబు, చల్ల వెంకన్న, ఆంగోతు నరేష్, అరవింద్ , నరేందర్, వెంకన్న, ఎస్ రజిత, బొంత చంద్రమ్మ, కొండేటి రాధిక, కొండేటి స్వరూప, పాల్గొన్నారు.

## లీగల్ సెల్ ఆధ్వర్యంలో కాజీపేట లో ఘనంగా మే డే

వరంగల్ లీగల్: 1 మే మేజర్ న్యూస్ (సూర్య): అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఖాజిపేటలోని రైల్వే పార్క్ దగ్గర హనుమకొండ జిల్లా ఐ.యన్.టి.యు.సి. కార్మిక సంఘ వైస్ ప్రెసిడెంట్, కార్మిక రత్న డా.యముడాల హనుకాంత్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవాన్ని వరంగల్ జిల్లా న్యాయ సేవా సంస్థ సహకారంతో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి యం.సాయి కుమార్ ఆదేశాల మేరకు డిప్యూటి లీగల్ ఏయిడ్ కౌన్సిల్ పి.శ్రీనివాస రావు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ 1886 మే 1న ప్రాణాలర్పించిన కార్మికులను స్మరిస్తూ, శ్రామిక సోదరులకు 'మే డే' శుభాకాంక్షలు తెలిపారు. మే డే చాలా ముఖ్యమైనదని, ఇది కార్మికుల సహకారం, హక్కు ల కోసం కొనసాగు తున్న పోరాటం అన్నారు. ఈ ప్రపం చంలో కష్టపడే ప్రతివారూ కార్మికులేనని, శ్రమించే ప్రతి వారూ శ్రామికులేనని అంద రూ అందమైన భవిష్యత్తును నిర్మించేందుకే రెక్కలు ముక్కలు చేసుకుంటున్నార న్నారు. వీరిలో కార్మిక, కర్షకుల శ్రమకు విలువక ట్టలేమని, చాలా మంది తినీ తినక పనిచేస్తుంటారని, బలహీనంగా ఉన్నా పనిలోకి వస్తారని, కార్మికుల కోసం ఎన్నో చ ట్టాలున్నా, అవగాహన లేక కార్మిక, కర్షక దోపిడీ యధేచ్ఛగా కొనసాగుతోందని అన్నారు. కార్మిక లోకం హక్కుగా సాధించిన సెలవు దినమని, ప్రతి కార్మికుడి సంక్షేమం ముఖ్యమేనని, వారికంటూ కొన్ని హక్కులు, నిర్ధిష్ట పనివేళలు ఉన్నాయని, రోజూ కష్టపడి విధులు నిర్వహించే శ్రమ జీవుల హక్కుల గురించి అవగాహన కల్పించడానికి న్యాయ సేవాధికార సంస్థలు అందుబా టులో ఉంటాయన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించి, పరిష్కారం చేసుకో వచ్చని సూచించారు. ఈ సందర్భంగా అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ప్రభాకర్, భాగ్యమ్మ, రజిని, అజర్, అనిల్, రాము, స్రవంతి, పద్మావతి, క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా మేడే దినోత్సవం వేడుకలు

**సిఐటియులో అమాలి సంఘం, ఆటో సంఘం చేరికలు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య**

జఫర్ గడ్, మే 1మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తిమ్మంపేట, తిమ్మాపూర్, హిమ్మత్ నగర్, తీగారం గ్రామాలలో మేడే కార్మికుల దినోత్సవం సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సోమయ్య హాజరై మాట్లాడుతూ కార్మిక హక్కులు కాపాడాలంటే సిఐటి కార్మిక సంఘం ఒక్కటే అన్నారు. సిఐటియు కార్మిక సంఘం చేస్తున్న కార్మిక హక్కుల గురించి పోరాటాల గురించి ఆకర్షితులై తిమ్మంపేట గ్రామానికి చెందిన అమాలి సంఘం, ఆటో కార్మిక సంఘం పలువురు కార్మికులు గురువారం సిఐటియు కార్మిక సంఘంలో చేరడం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య కార్మిక సంఘాలను సాధారణంగా ఆహ్వానించడం జరిగింది. సిఐటిలో చేరిన అధ్యక్షులు గాదే శంకర్, ఉపాధ్యక్షులుగా తాళ్ల పెల్లి రమేష్ ,ఇల్లందుల కృపాసాగర్, కార్యదర్శి మండల యాదగిరి, 8 మంది కమిటీ సభ్యులు చేరడం జరిగింది. అలాగే అమాలి సంఘం అమాలి యూనియన్ సిఐటి లో చేరిక అధ్యక్షులు ఇంతల మల్లయ్య, ఉపాధ్యక్షులుగా అబ్రమైన మల్లయ్య ,పెండ్లి నరసింహులు, కార్యదర్శి కమిటీ సభ్యులుగా 13 మంది చేరడం జరిగింది. సిఐటియు సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది.


## గణపురం మండలంలో ఈదురు గాలులు ,వర్షం భీభత్సం

**నేల వాలిన వరి పంటలు**

**విరిగిన భారీ వృక్షాలు,విద్యుత్ స్థంబాలు**

**అంధకారంలో మండల కేంద్రం... రాత్రి వేళలో మండల కేంద్రంలో చెట్లను**

**తొలగించిన పోలీసులు...త్రాగునీటి కోసం జనం ఇబ్బందులు**



గణపురం, రూరల్ మే 01 మేజర్ న్యూస్ సూర్య: అకాల వర్షం అందరినీ అతలాకుతలం చేసింది. ఉరుములు మెరుపులతో బుధవారం రాత్రి వర్షం బీభత్సం సృష్టించింది. బారీ ఈదురు గాలులు, వర్షం వల్ల భారీ వృక్షాలు విద్యుత్ స్తంభాలు నేల వాలాయి. ఇంటి ముందున్న ద్విచక్ర వాహనాలు సైతం భారీ ఈదురుగాలులకు కింద పడిపోయాయి రేకుల షెడ్లు పూర్తిగా కొట్టుకుపోయాయి. ఒక్క మండల కేంద్రంలోనే 30 కి పైగా విద్యుత్ స్తంభాలు కూలిపోగా వందల సంఖ్యలో వివిధ కాలనీలో చెట్లు నేలమట్టమయ్యాయి. వరి పంటలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో పాటు కొన్నిచోట్ల విద్యుత్ వైర్లపై చెట్లు కూలడంతో బుధవారం రాత్రి నుండి గురువారం రాత్రి వరకు మండల కేంద్రం అంధకారంగా మారింది. విద్యుత్ శాఖ ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో మరమ్మతు పనులు ప్రారంభించినప్పటికీ పూర్తిస్థాయిలో పనులు చేయలేని పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా మండల కేంద్రంలో పలు కాలనీల్లో చెట్లు రోడ్లకు అడ్డంగా పడడంతో స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో యువకులు చెట్లను తొలగించారు దీంతో వాహనాల రాకపోకలు యధావిధిగా కొనసాగాయి. వరి పంటలు మాత్రం పూర్తిగా దెబ్బతిని రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చాయి.



## కార్మిక హక్కుల సాధన కోసం కేంద్ర

# రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడాలి

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ

### జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



టేకుమట్ల మే 01 మేజర్ న్యూస్ సూర్య : టేకుమట్ల మండల కేంద్రంతో పాటు వెల్లంపల్లి, అంకుషాపూర్, గ్రామాలలో మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. భవన నిర్మాణ కార్మిక సంఘం హమాలి కార్మిక సంఘం సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు ఘనంగా చేయడం జరిగింది. హమాలి పెద్దమనిషి రాజయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు సురేష్,రామ్ రామచంద్ర మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా మారెపల్లి మల్లేష్ మాట్లాడుతూ చికాగో కార్మిక పోరాట అమరవీరుల స్ఫూర్తితో భారత కార్మిక వర్గం తమ హక్కులు, సౌకర్యాలు కోసం, వేతనాల పెరుగుదల, కనీస జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని కార్మిక వర్గం బలమైన పోరాటాలు నిర్వహించాలి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం మెరుగైన సౌకర్యాల కోసం పని దినాల, గంటల తగ్గింపు కోసం కార్మిక వర్గం పోరాటాలు చేస్తుంటే మరోపక్క మోడీ ప్రభుత్వం కార్పోరేట్, పెట్టుబడుదారులకు ఊడిగం చేస్తూ, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ, కార్మిక హక్కులను హరించి వేస్తున్నారని దుయ్యబట్టారు. కార్పొరేట్ సంస్థలైన ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టి, జిందాల్, ఆదాని, అంబానీ సంస్థలు లాంటి వారు కార్మికుల శ్రమను దోచుకోవడానికి రోజుకు 12 లేదా 13 గంటలు పనిచేయాలని, చేయించాలని ప్రభుత్వాలపై ఒత్తిడి చేయడం ను తీవ్రంగా వ్యతిరేకించారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లాగా చేసి, ఆధునిక టెక్నాలజీ ఏ ఐ తో కార్మిక వర్గానికి ఉరి తాళ్లుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరణ చేస్తూ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ విధానాన్ని పెంచి పోషిస్తూ, కనీస వేతనాలను అమలు చేయకుండా, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయకుండా, కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. ప్రతి కార్మికుడి కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని, హమాలి, ఆటో డ్రైవర్లకు, గిగ్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోటారంగ కార్మికులకు సంవత్సరానికి 12,000 ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయడం లేదని అన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటిన పర్మనెంట్ ఉద్యోగం కోసం, ఉద్యోగ భద్రత కోసం పోరాటాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2014లో మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని చెప్పి, స్మార్ట్ సిటీ,డిజిటల్ ఇండియా, జన్ ధన్ యోజన, మేకిన్ ఇన్ ఇండియా లాంటి కొత్త కొత్త పేర్లు చెప్పి ఒక్కొక్క ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్మిక సంఘం మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ కార్మిక సంఘం నాయకులు రామకుమార్ స్వామి మచ్చ ప్రభాకర్ మారపల్లి రాజ కొమురయ్య కొమురయ్య సీనియర్ నాయకులు కట్ల లక్ష్మయ్య నిమ్మల స్వామి మాజీ ఉపసర్పంచ్ పార్టీ జిల్లా నాయకుడు కసర వేణి కుమార్, ఎం కృష్ణ , బి సధాకర్, మల్లేష్, సంపత్, శ్రీను, సతీష్, మల్లేష్, రవి, పైడయ్య, సదయ్య, మల్లేష్, నరేష్, రమేష్, నరేష్, శ్రీను, పాల్గొన్నారు.





### ఆదర్శ విద్యార్థులను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు



కాటారం, మే 01, మేజర్ సూర్య న్యూస్: పదవతరగతిలో అగ్రశ్రేణి ఫలితాలు సాధించిన మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం అభినందించారు. 574 మార్కులు సాధించిన సిరిచందన, సాయిచరణ్య 565, అమూల్య 558 లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు. పదో తరగతిలో గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆదర్శ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణనలతో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ

**దేశవ్యాప్తంగా తెలంగాణ రోల్ మోడల్**

**కుల గణన కాంగ్రెస్ విజయమే**

**డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాశ్ రెడ్డి**

**టేకుమట్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్**

టేకుమట్ల మే 01 మేజర్ న్యూస్ సూర్య : దేశవ్యాప్తంగా కుల గణన చేపడతామని బిజెపి తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని డిసిసి అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన నిర్వహించి బీసీలకు రాష్ట్రంలో 42% బీసీలకు అన్ని రంగాలలో అవకాశం కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన దమ్మున్న ప్రభుత్వం తెలంగాణ ప్రజా ప్రభుత్వం అని ప్రకాష్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన చారిత్రాత్మక నిర్ణయాలతో ఈరోజు భారతదేశానికి ఒక రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని తెలంగాణ రాష్ట్రంలో బీసీ లకు జరుగుతున్న అన్యాయాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం చేసిన కులగననను చేసిన విధంగానే ఈరోజు భారతదేశమంతా కులగణనలను చేపడతామని బిజెపి చెప్పడం కాంగ్రెస్ విజయమని అది రాహుల్ గాంధీ గొప్ప ఆలోచన అని.ఈ గౌరవం ప్రజా ప్రభుత్వానికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని ప్రకాష్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్.మండల ఉపాధ్యక్షుడు మాదం కొమురయ్య.జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్.తోట గట్టయ్య.దొంతుల శ్రీనివాస్. మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్ .వంగ నరేష్ నాయకులు పంజాల రవి. తదితరులు పాల్గొన్నారు.



# పరకాల వ్యవసాయ మార్కెట్లో మే డే వేడుకలు



## మేడే జెండాను ఆవిష్కరించిన ఏఐటిసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లంక దాసర అశోక్

పరకాల, మే 0 1 మేజర్ న్యూస్ సూర్య: పరకాల వ్యవసాయ మార్కెట్లో గురువారం మేడే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఏఐటీసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లంకదాసర అశోక్ మేడే జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రధాన కార్యదర్శి నాగల శంకర్ కొబ్బరికాయ కొట్టగా లంకదాసర అశోక్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరకాల పట్టణ ప్రజలకు, కార్మికులకు, కర్షకులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శంకర్, శ్రీపతి కుమారస్వామి, కోట యాదగిరి ,మోర రవి, దొగ్గేలా బాబు, ఐలయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.



# గండ్ర పరామర్శ



పరకాల, మే 0 1 ,మేజర్ న్యూస్ సూర్య: పరకాల వాస్తవ్యులు ప్రముఖ రైస్ మిల్లు వ్యాపారవేత్త రామిని శ్రీశైలం ఇటీవల అనారోగ్యంతో పరమ వదించగా గురువారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మృతుని నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుడి కుమారులు రామిని శ్రవణ్ కుమార్ రామిని శివకుమార్ లను పరామర్శించారు. వారి వెంట మాజీ కౌన్సిలర్ పోరండ్ల సంతోష్, చిటికెసి కృష్ణమూర్తి ,రాజు , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు



స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్): సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మంచినీళ్ల బండ గ్రామానికి చెందిన తుపాకుల వెంకటయ్య తుపాకుల శాంతమ్మ అనే దంపతులు గురువారం జనగామ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో జరిగే బొడ్రాయి పండుగకు బంధువుల ఇంటికి ఎక్సెల్ 2 వీలర్ వాహనంపై వస్తున్నారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరపల్లె వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో బొలెరో వాహనం ఎక్సెల్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో శాంతమ్మకు వెంకటయ్య కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే చిల్పూర్ 108 సిబ్బంది అంబులెన్స్ లో ప్రథమ చికిత్స చేస్తూ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు.

## పది ఫలితాలలో కేజీబీవీ విద్యార్థుల విజయకేతనం

### వందకు వందశాతం ఉత్తీర్ణత

### కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్న



టేకుమట్ల మే 01 మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో టేకుమట్ల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు వందకు వందశాతం ఉత్తీర్ణతను సాధించి ప్రభంజనం సృష్టించారు అని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ స్వప్న తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో టేకుమట్ల మండలం ద్వితీయ స్థానం, పాఠశాల టాపర్ గా కే వైష్ణవి 536/600, పాఠశాల ద్వితీయ స్థానంలో ఎస్ సారిక 535 / 600, తృతీయ స్థానం సిహెచ్ పూజ 529/,600 మార్కులు సాధించారు. అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్పెషల్ ఆఫీసర్ ఎన్ స్వప్న అభినందించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కులగణన ఒక చారిత్రక నిర్ణయం

### బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్



పరకాల ,మే 0 1, మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర ప్రభుత్వం కులగణన చేస్తామని ప్రకటించడం ఒక చారిత్రక నిర్ణయమని పరకాల బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో చివరి కులగణన 1931లో జరిగిందని ఆ తర్వాత కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇప్పుడు రాబోయే సెన్సెస్ లో జరుపుతామనడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. కులగణన జరపాలని ప్రధాని నరేంద్ర మోడీ అకుంఠిత దీక్షతో ఉన్నారని, కులగణనతో దేశంలోని బీసీ సామాజిక వర్గానికి అన్ని రంగాలలో సమానత్వం లభిస్తుందని తెలిపారు. కులగణన చేస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రిటైర్డ్ ఆర్మీ జవాన్ ను సన్మానించిన ఆర్డీవో డిఎస్ వెంకన్న



స్టేషన్ ఘనపూర్, మే01,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ ఆకునూరి రమేష్ ను గురువారం రెవెన్యూ డివిజనల్ అధికారి డి.యస్.వెంకన్న శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రిటైర్డ్ జవాన్ ఆకునూరి రమేష్ వరంగల్ జిల్లా శాయంపేట మండలము పత్తి పాక గ్రామంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి కష్టపడి ఉన్నత చదువులు చదివి ఆర్మీ ఉద్యోగం సాధించి భారత సైనిక దళంలో గత 22 సంవత్సరాలుగా జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్,హర్యానా మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో సేవలందించి మార్చి 31 2025 రోజు రిటైర్మెంట్ అయ్యారని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన సేవలను ఆర్డీవో కొనియాడారు. స్టేషన్ ఘనపూర్ ఆర్డీవోతో సన్మానం పొందడం తనకు చాలా గర్వాంగా ఉందని ఆకునూరి రమేష్ ఈ సందర్భంగా సంతోషాన్ని వెలిబుచ్చారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

వర్ధన్నపేట మేజర్ న్యూస్ సూర్య మే 1: వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఎస్ సీ మోర్చా అధ్యక్షులు శ్రీ కొండేటి శ్రీధర్ జన్మదిన వేడుకలు వర్ధన్నపేట లోని నాటక కల సమితి ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు ,అభిమానులు,హాజరైయ్యారు. అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ గజమాలతో వారిని సత్కరించారు, అనంతరం కేక్ కట్ చేశారు.అనంతరం 400 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, కౌన్సిల్ మెంబర్ మైస రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి పెళ్లి రాజేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు రాయపురం కుమారస్వామి, మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దూరి రాజు,సీనియర్ నాయకులు బొంపల్లి దేవేందర్రావు,వడ్లకొండ మణిదీప్,తేజ నాయక్, ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, ఐత రవి,మల్లెపాక అనిల్, ఎంపీ అనిల్, గిరిప్రసాద్ కొండేటి బాబు, కొండేటి శివ, వినోద్,యాకూబ్,దేవేందర్, బాబురావు,సోమిరెడ్డి, మహంత్, రాకేష్,ఆకోజు సాంబయ్య, అజయ్ సంపత్,రాజు, అశోక్,వివిధ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు



## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటి కార్మికులకు సన్మానం



స్టేషన్ ఘనపూర్, మే 01,మేజర్ న్యూస్(సూర్య):ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) ను పురస్కరించుకుని గురువారం వాసవి వనిత ప్లాటినం క్లబ్ అధ్యక్షురాలు గన్ను కళావతి,ప్రధాన కార్యదర్శి పోకల స్వర్ణ మంజుల స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి కార్మికులను సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపిటిసి, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు పాల్గొని మాట్లాడారు. తాను మాజీ ఎంపీటీసీగా ఉన్న సమయంలో ప్రతి మేడే సందర్భంగా అలాగే తన మ్యారేజ్ డే బర్త్ డే వేడుకలు కూడా గ్రామపంచాయతీ కార్మికుల మధ్యలో జరుపుకొని వాళ్లకు తనకు తోచిన సహాయం చేసే వాడినని తెలిపారు ఇప్పుడు తన భార్య వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలుగా మున్సిపాలిటీ కార్మికులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్ , మాజి ఎంపిటిసి మునిగల రాజు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు జీడి రమేష్ మునిసిపల్ అధికారులు, కార్మిక నాయకులు శ్రీనివాస్, పూర్ణచందర్ , రవీందర,మహిళకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గీసుగొండ మే1 మేజర్ న్యూస్(సూర్య): అంబరు వేసుకున్న మత్తులో ఎండ్రిన్ గోలీలు మింగగా అస్వస్థకులోనై చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందిన ఘటన గొర్రెకుంటలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏప్రిల్ 30వ తేదీన ఉదయం 9 గంటలకు గొర్రెకుంట గ్రామానికి చెందిన కటుకూరి యాకయ్య, వయసు 69 సంవత్సరాలు అను వ్యక్తి అంబరు వేసుకున్న మత్తులో ఎండ్రిన్ గోలీలు మింగగా అతని నోటిలో నుండి నురగ వస్తుండగా యాకయ్య కొడుకు సురేష్ గమనించి అతనిని వెంటనే వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కి తీసుకెళ్లి చికిత్స చేస్తుండగా 1వ తేదీన చికిత్స పొందుతూ ఉదయం 9 గంటల సమయంలో మృతి చెందినట్లు మృతుడి కొడుకు కటుకూరి సురేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు గీసుకొండ ఎస్.ఐ ప్రశాంత్ బాబు తెలిపారు.

## ఉచిత బాక్సింగ్ వేసవి శిక్షణా తరగతులు ప్రారంభం



స్టేషన్ ఘనపూర్, మే01,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోడివైఎస్ వో జనగామ వారి ఆధ్వర్యంలో ఉచిత బాక్సింగ్ వేసవి శిక్షణా తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా తరగతులను స్థానిక ఎస్సై వినయ్ కుమార్,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మిసరగండ్ల సంపత్ కుమార్ ప్రారంభించారు. శిక్షణా తరగతులు ప్రతి రోజు ఉదయం 6:30 గంటల 8:00 గంటల వరకు అలాగే సాయంత్రం 5:00 నుండి 6:30 వరకు నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి గల వారు 8247742746 నెంబర్ ను సంప్రదించాలని ఫిట్నెస్ మాస్టర్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు చంద్రశేఖర్ రెడ్డి ,గజ్జెల్లి రాజు ,గట్టు మనోహర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాలు కార్మిక హక్కుల సాధన కోసం ఉద్యమించాలి



### మేడే జెండాను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

ములుగు రూరల్, మే 1 (మేజర్ న్యూస్ సూర్య) : కార్మిక సంఘాలు నిరంతరం కార్మికుల హక్కుల సాధనకోసం కృషి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా గురువారం వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర మంత్రి సీతక్క జెండా ఆవిష్కరించారు. మేడే సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో సిఐటియు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఏరియా ఆస్పత్రి, జీపీ వద్ద జెండా ఆవిష్కరణలు చేశారు. మంత్రి సీతక్క హాజరై మాట్లాడుతూ.. ప్రపంచ కార్మికులారా ఏకం కండి.. శ్రమ దోపిడీ విముక్తికై పోరాడండి అంటూ కార్మిక సంఘాలు కార్మిక హక్కుల సాధన కోసం ఉద్యమించండి అంటూ ఇచ్చిన పిలుపుమేరకు హక్కులు సాధించుకున్నారని వివరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 44చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించడంతో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాగా, రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లకు వేసవి సెలవులు మంజూరు చేయడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ టీఎన్జీఓస్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంత్రికి ఘన సన్మానం చేశారు. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ పోలు రాజు ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు.

# పోరాటాలతోనే కార్మిక సమస్యలు పరిష్కారం



### సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ

వెంకటాపురం నూగూరు మే 1 సూర్య మేజర్ న్యూస్ : ఐక్య పోరాటంతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని మేడేస్ఫూర్తితో కార్మికులు పోరాడాలని సిపిఐ (ఎం ) జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి హాజరైన సాంబశివ మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదులు చచ్చిపోతున్నారన్నారు. నిఘా వ్యవస్థ ఏం చేస్తుందని ఎద్దేవా చేశారు. దేశ సమస్యను పట్టించుకోని బిజెపి ప్రభుత్వం మండల కేంద్రంలోని కర్రెగుటను 24 వేల మంది పోలీసులతో చుట్టుముట్టమని చెబుతుందన్నారు. కర్రెగుటలు ఆక్రమిత కాశ్మీర్లోది కాదని భారత దేశంలోనే గుర్తు చేశారు. మే డే సందర్భంగా మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి దుర్గమ్మ సెంటర్ వరకు మే డే వర్ధిల్లాలంటూ భారీ సంఖ్యలో కార్మికులు ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శిగ్యానం వాసు, మండల కమీటీ సభ్యులు,కట్లా నరసింహ చారి, కుమ్మరి శీను, కోగిల మాణిక్యం, వాయిలాల పోశాలు,రాంబాబు, కాపుల వెంకటేశ్వర్లు, చిట్టెం ఆదినారాయణ, మడకం శివాజీ పండా శీను, ప్రముఖ వ్యాపారి గుర్రం



పుల్లారావు, జొన్నల నాగేశ్వరావు సిఐటియు నాయకులు రమణ, సడాలు, రత్నకుమారి, జనగం శ్రీను, ముదిబాక వీరబ్రహ్మాం, సత్యనారాయణ, సండ్ర సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# మేడే స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం






## ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఘనంగా 139వ మే డే....

మహబూబాబాద్ మే 1మేజర్ న్యూస్ (సూర్య) ప్రపంచ కార్మికుల పోరాట దినోత్సవం 139 వ మే డే సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఐ ఎఫ్ టి యు సంఘాల ఆధ్వర్యంలో శ్రీనివాస మిల్లు, రాజ్ దాల్ మిల్, శ్రీరామ మిల్ ఆధ్వర్యంలో ముకుంద టాకీస్ సెంటర్ ఎదురుగా పెట్రోల్ బంక్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బైపాస్ లో, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస సెంటర్లో, ప్రగతి నగర్, దొరన్న నగర్ కాలనీ, సామ పూలక్క నగర్, బట్టు అంజయ్య నగర్, కనకయ్య నగర్ తదితర సెంటర్లలో అరుణ పతాకాలు ఎగరవేసి ఘనంగా మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కామ్రేడ్ లింగన్న, జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్ లు పాల్గొని మాట్లాడుతూ చికాగో కార్మికులు చిందించిన రక్తముతో సృష్టించినదే ఎర్రజెండా అని కొనియాడారు. ఎర్రజెండా వెలుగులో ప్రపంచంలో, దేశంలో అనేక ప్రజా, కార్మిక పోరాటాలు జరిగాయని, పీడిత ప్రజలు పోరాడి అనేక హక్కులు సాధించుకున్నారని తెలిపారు. రాచరిక ప్రభుత్వాలను సైతం నేలమట్టం చేసిన చరిత్ర ఎర్రజెండాకు ఉన్నదని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ఎర్రజెండా నాయకత్వంలో అనేక తిరుగుబాట్లు జరిగాయని, భూమి సమస్య ప్రాతిపదికన దున్నేవానికే భూమి నినాదంతో లక్షలాది ఎకరాల భూములను పీడిత ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర ఎర్రజెండాకే దక్కిందని అన్నారు. బ్రిటిష్ కాలం నాటి నుండి ఎర్రజెండా నాయకత్వంలో పోరాడి సాధించుకున్న అనేక ప్రజా, కార్మిక చట్టాలను నేడు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కుతున్నదని, బహుళ జాతి సంస్థలకు, కార్పొరేటు అదాని, అంబానీలకు దేశ సంపదను కట్టబెట్టడమే కాక, అనేక రాయితీలు ఇచ్చి కార్పోరేటర్లను అందలంలోకి ఎక్కించిందని, ప్రజలపై తీవ్రమైన పన్నుల భారాన్ని మోపిందని హెద్దేవా చేశారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని మోడీ ప్రభుత్వం 12 గంటలకు పెంచిందని, ఇది బడా కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడేదే తప్ప కార్మిక వర్గానికి, పేద ప్రజలకు ఉపయోగపడేది కాదని అన్నారు. దేశ భక్తి ముసుగులో మెజారిటీ ప్రజలను రెచ్చగొట్టి మైనారిటీ ప్రజలపై దాడులకు పుసిగొల్పుతున్నదని దుయ్యబట్టారు. అడవుల పై, ఆదివాసుల పై కేంద్ర ప్రభుత్వం మూకుమ్మడిగా ఆపరేషన్ కగారు పేరుతో దాడులు చేస్తూ హత్యల చేస్తుందని తెలిపారు .రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను ఇప్పటి వరకు అమలు చేయలేక పోయిందని పేర్కొన్నారు. మేడే చికాగో కార్మికుల అందించిన పోరాట స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో మోడీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్,జిల్లా కోశాధికారి తెలబోయిన లక్ష్మయ్య, జిల్లా నాయకులు తెలబోయిన కృష్ణ, అల్లి ఏకాంబరం, పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు,కార్యదర్శులు స్వామీ,పాపయ్య,బట్టు చైతన్య,పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భువనగిరి మధు,హమాలి,భవన నిర్మాణ కార్మికులు, పెట్రోల్ బంక్ యూనియన్ నాయకులు సురేష్,రామ్మూర్తి,ఉపేందర్, వెంకన్న,రవి,కృష్ణ,శ్యామ్,శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## ఒకరి రక్త దానం.. మరొకరికి ప్రాణ దానం
## 50 సార్లు రక్తదాత గా
## యువతకు సాయి కృష్ణ ఆదర్శం..



కేసముద్రం,మే1:రక్తదానం-ప్రాణదానం అనే నానుడిని నమ్మి తన వంతు కర్తవ్యం గా రక్త దానం చేస్తూ...ఇప్పటి వరకు 50 సార్లు రక్తదానం చేసిన తోనుపునూరి సాయి కృష్ణ యువతకు ఆదర్శం అని పలువురు కొనియాడారు. కేసముద్రం పరిసర ప్రాంతాలలో ఎవరికైనా రక్తం అవసరం పడితే మొదటగా గుర్తొచ్చే పేరు సాయి కృష్ణ. గురువారం మహబూబాబాద్ లో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యాళ్ళ మురలీధర్ రెడ్డి జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్,రెడ్ క్రాస్ సంయుక్తంగా నిర్వహించి న రక్తదాన శిబిరం లో సాయి కృష్ణ పాల్గొని 50వ, సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సాయి కృష్ణ మాట్లాడుతూ.. ప్రాణం రక్తం లో వుంటుంది కాబట్టి రక్త దానాన్ని ప్రాణదానం అంటారని, ఒకరి రక్త దానం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందని, ఇన్ని సార్లు రక్తదానం చేయడం తన అదృష్టమని, తనకు ఆ భాగ్యం కల్పించిన భగవంతుడికి సాయి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు. కాగా 50 సార్లు రక్తదానం చేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన తొనుపునూరి సాయి కృష్ణ ప్రజలు అభినందిస్తున్నారు.

## కూన సరోజన పార్థివదేహానికి
## చిలువేరు సమ్మి గౌడ్ నివాళులు..



కేసముద్రం, మే 1:కేసముద్రం మండలం, కల్వల గ్రామానికి చెందిన సీనియర్ విలేఖరి కూన శ్రీనివాస్,సతీష్ ల తల్లి సరోజన మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సమ్మె గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ సరోజన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కొండేటి కళాధర్,ఎసల్ల సత్యనారాయణ, మోరపాక జగన్,చంద్రగిరి వంశీకృష్ణ,గాజుల రవి, కమటం స్వామి, కొంతం రవి తదితరులు ఉన్నారు.

# చదువుతో పాటు క్రీడలలో రాణించాలి..






## ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

కేసముద్రం, మే 1: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మండలంలోని కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన నెట్ బాల్ వేసవి శిక్షణ శిబిరం ను ఎమ్మెల్యే మురళి నాయక్ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి ఓ జ్యోతి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ..విద్యార్థులు వేసవికాలంలో సమయాన్ని వృథా చేసుకోకుండా క్రీడలలో నైపుణ్యం సాధించాలని, తద్వారా విద్యార్థులలోని అంతర్గత శక్తులను వెలికి తీయడానికి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మట్టిలోని మాణిక్యాలను సమాజానికి పరిచయం చేయడానికి ఈ శిక్షణ శిబిరం దోహదపడు తుందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించడం వల్ల దేహదారుఢ్యంతో పాటు మానసిక అభివృద్ధి కూడా పెంపొందించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ శిబిరాలను విద్యార్థులు సక్రమంగా ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా గత రెండు రోజుల క్రితం వెల్లడించిన పదవ తరగతి వార్షిక ఫలితాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల టాపర్స్ కె. తేజస్విని,వై.వెన్నెల, గూబ శివాని,పాఠశాల ఉపాధ్యాయులు తండా సదానందం, ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ ను వారు సన్మానించారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి విద్యార్థులకు రూ.3 వేల చొప్పున నగదు బహుమతిని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. అనంతరం వారు నెట్ బాల్ క్రీడను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం పిఏసిఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, ధన్నసరి సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు,నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వేం వాసుదేవ రెడ్డి, ప్రాంతీయథారిటీ సభ్యులు రావుల మురళి, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, చెడుపల్లి ఎలేందర్, తుమ్మ సురేష్, ఉపాధ్యాయులు ఎం. ఏకాంబరం, కే.రాములు, మార్గం శ్రీనివాస్, జి నాగరాజు, ఏ.లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఏఐసీటీ యు ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు..



కేసముద్రం, మే 1: 140 వ మే డే సందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ 2వ,గేట్ వద్ద ఏఐసీటియు కార్మిక సంఘం జెండాను ఆది లక్ష్మణ్ ఆవిష్కరించారు. అనంతరం మార్కెట్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అక్కడి కార్మికులను ఉద్దేశించి ఏఐసీటియు జిల్లా అధ్యక్షులు వేముల వీరేష్, జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. కార్మికుల హక్కులను, చట్టాలను కాలరాస్తు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలక ప్రభుత్వాలపై మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగాకార్పొరేట్,పెట్టుబడిదారులకు అనుకూలంగా 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మార్చివేసి కార్మికులు కొట్లాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ 8 గంటల పని విధానమును అమలులో లేకుండా చేస్తున్నారని వారు దుయ్యబట్టారు.ఇనుగుర్తి మండల కేంద్రంలో ఎం సిపిఐయు పార్టీ జెండాను జిల్లా కమిటీ సభ్యులు వేముల వీరేష్ ఆవిష్కరించగా రాణి రుద్రమదేవి మినీ గూడ్స్ యూనియన్ కార్మిక సంఘం జెండాను అట్టి సంఘం యూనియన్ మండల అధ్యక్షులు బండి సంతోష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో వేల్పుల వెంకన్న, గుగులోతు రాజు,నేరడ వీరస్వామి, అను,పయ్యావుల వెంకన్న,బానోత్ కిషన్, అజ్మీర రమేష్,వెంకన్న బాదావత్ వెంకన్న,చాపల మహేందర్,గుగులోతు లక్ష్మణ్,ఎల్లమ్మ, పద్మ తదితరులు ఉన్నారు.

### చికాగో అమరుల స్ఫూర్తితో పోరాటాలు
### ఏఐసిసిటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబయ్య



పాలకుర్తి మే 01 మేజర్ న్యూస్ (సూర్య)చికాగో కార్మిక వీరుల ఉద్యమస్ఫూర్తితో కార్మిక పోరాటాలను తీవ్రతరం చేయాలని ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఏఐసీసీటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు గుమ్మడి రాజుల సాంబయ్య అన్నారు. గురువారం పాలకుర్తి మండల కేంద్ర ంలో ఆ సంఘం ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తాలో మేడే ఉత్సవాలు నిర్వహించారు. కార్మిక సంఘం జెండాను ఆ సంఘం నాయకులు గాదపాక భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిన మహత్తర చికాగో పోరాటం ఘట్టాన్ని వివరించారు. దేశ జీడీపీలో కార్మిక వర్గ కష్టార్జితం ప్రధానపాత్ర అని, అయితే వారి జీవనస్థితిగతులు మాత్రం మారడం లేదన్నారు. కార్మిక వర్గం నిత్యం శ్రమ దోపిడీకి గురవుతుందని అన్నారు. పెట్టు దారులు పాలకవర్గాల మద్దతుతో శతకోటీశ్వర్లుగా మారుతున్నారని వివరించారు. కార్గవర్గం హక్కుల కోసం, స్వేచ్ఛ స్వాతంత్ర కోసం, కనీస వేతనాల కోసం అన్ని వర్గాల కార్మికులు ఐక్య పోరాటాలు నిర్వహించాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని అందుకోసం వామపక్ష లౌకిక ప్రజాతంత్ర శక్తులు ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసిటియు రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులుగా పిల్లలను ప్రోత్సాహించడమే మన బాధ్యత.....ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



మహబూబాబాద్ మే 1 మేజర్ న్యూస్ (సూర్య)జిల్లా పోలీస్ కార్యాలయంలో డీసీఆర్బీ (డిస్టిక్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) విభాగంలో విధులు నిర్వహిస్తున్న పిసి ఎన్.నరేష్ కుమార్తె ఎన్.అక్షరా తాజాగా నిర్వహించిన పదోతరగతి (ఎస్సీసీ) పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమంగా 581 మార్కులు సాధించి మహబూబాబాద్ జిల్లాలోనే 5వ స్థానంలో నిలిచి తన ప్రతిభను, కృషిని చాటింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆమెను ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సత్కరించారు. పోలీస్ శాఖలో పని చేస్తున్న కుటుంబం నుండి విద్యా రంగంలో ఇంత గొప్ప విజయాన్ని సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఆమెకు జ్ఞాపిక అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు కుటుంబాల పిల్లలు విద్య, క్రీడలు, ఇతర రంగాల్లో మెరుస్తూ పోలీస్ విభాగానికి గొప్ప గౌరవం తీసుకొస్తున్నారు. వీరిని గుర్తించి ప్రోత్సహించడమే మా బాధ్యత అని తెలిపారు.జిల్లా పోలీస్ శాఖ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ ఆమె మరింత ఉన్నత విద్యాసాధనతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ,ఏఐటియుసిల ఆధ్వర్యంలో ఘనంగా మేడే సంబరాలు.







### బాణాసంచా, నృత్యాలతో భారీ ర్యాలీ
### కార్మిక హక్కులకై పోరాడుదాం ....
### బి విజయ సారధి
### 100చోట్ల జెండాలు ఎగరేసిన
### సిపిఐ,ఏఐటియుసి శ్రేణులు

మహబూబాబాద్ మే 1,మేజర్ న్యూస్ (సూర్య) ప్రపంచ కార్మిక దినోత్సవం 139 వ మేడే సందర్భంగా గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఐ, ఏఐటీయూసీ ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వేలాదిమంది కార్మికులు, సిపిఐ శ్రేణులు పాల్గొన్నారు. ర్యాలీలో డీజే నృత్యాలు, బాణాసంచా కాల్చుతూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. 100చోట్ల సిపిఐ,ఏఐటీయూసీ నేతలు జెండాలు ఎగురవేశారు. ర్యాలీ అనంతరం సిపిఐ జిల్లా కార్యాలయం వీరభవన్ వద్ద సిపిఐ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి ఎగరవేశారు.అనంతరం ఏర్పాటుచేసిన సభ కు పెరుగు కుమార్, రేశపల్లి నవీన్ అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికుల పక్షాన పోరాడుతామని పిలుపునిచ్చారు. దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. నల్ల చట్టాలు తెచ్చి కార్మికుల హక్కులను హరిస్తుందన్నారు. రానున్న కాలంలో కార్మికులంతా ఏకమై బిజెపిని గద్దె దించడం ఖాయమని జోస్యం చెప్పారు. మహబూబాబాద్ ప్రాంతంలో వేలాదిమంది కార్మికుల కోసం సిపిఐ, ఏఐటీయూసీ అండగా ఉండి వారి హక్కుల కోసం పోరాడుతున్నామన్నారు. యాజమాన్యాల దగ్గర కార్మికులకు రావాల్సిన జీతభత్యాలు పెంచుతూ కార్మికుల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ కార్మిక సంఘం సిపిఐ ఏఐటీయూసీ అన్నారు. వీధి వ్యాపారుల కోసం సివిల్ సప్లై హమాలీ సిటీ హమాలి, అంగన్వాడి, ఆశ తోపుడు బండ్ల అన్ని వర్గాల కార్మికుల కోసం పోరాటం చేస్తామన్నారు. రానున్న కాలంలో ఎన్నికల్లో కార్మికుల పక్షాన నిలబడి పార్టీ సిపిఐ ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్,చింతకుంట్ల వెంకన్న,మామిండ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగా చారి, వీరవెల్లి రవి, ఎండి ఫాతిమా, వెలుగు శ్రావణ్, మండల శంకర్, ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్, కొండమీది రవి, రాము, వంకాయలపాటి చిరంజీవి, ఎండి మహమూద్,రాము, దస్తగిరి,ఫాతిమా,కిషన్, తోట రాజకుమారి, చీర లక్ష్మీనరసమ్మ ,మాలోతు రవీందర్, బానోతు లింగ్య నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## కూన సరోజన భౌతిక దేహానికి నివాళులర్పించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్, గండి మురళి..



కేసముద్రం, మే 1: కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన జర్నలిస్టు కూన శ్రీనివాసు తల్లి మృతి చెందగా విషయం తెలుసుకున్న నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్, మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి గండి మురళి గురువారం సరోజన పార్థీవదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## స్కావెంజర్ సర్వే కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులు



మహబూబాబాద్ టౌన్, మే.01,మేజర్ న్యూస్ (సూర్య):జిల్లా స్థాయి మాన్యువల్ స్కావెంజర్స్ సర్వే కమిటీల ఏర్పాటుకు అర్హులైన అభ్యర్థులు ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు కలెక్టరేట్ లోని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో తమ దరఖాస్తులను అందించాలని జిల్లా షెడ్యుల్డ్ కులముల అభివృద్ధి అధికారి నర్సింహా స్వామి నేడు ఒక ప్రకటనలో కోరారు.కమిటీలో ఇద్దరు అభ్యర్థుల్లో ఒకరు మహిళ, మరొకరు పురుషులను ఎంపిక చేస్తామన్నారు. ఎలాంటి పోలీసు కేసులు లేనివారు, స్వచ్ఛంద సంఘ సేవకులు తాము చేసిన కార్యక్రమాల పత్రికా ప్రతులు,ఫోటోలు జత చేయాలని ఆయన కోరారు.

## నాగారంలో ఘనంగా మేడే వేడుకలు..

### కార్మిక సోదరులకు మే డే శుభాకాంక్షలు తెలిపిన కట్కూరి



పరకాల రూరల్ మే 1 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం నాగారం గ్రామంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మేడే వేడుకలు తాపీ మేస్త్రి కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి హాజరై టెంకాయ కొట్టి కార్మిక సోదరులందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకార్మికులు తమ హక్కుల కోసం రక్తాన్ని చిందించి, పోరాటం జరిపి అనేక హక్కుల సాధించిన రోజు మేడే వేడుకలు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఈర్ల అశోక్ నరసయ్య బొజ్జం తిరుపతి మార్క కిరణ్ తాపీ మేస్త్రీలు కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షలలో సెయింట్ మేరీస్ ప్రభంజనం



**- దంతాలపల్లి సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థులకు అభినందించిన**

**- పాఠశాల కరస్పాండెంట్ - చైర్ పర్సన్ పసల మరియన్న -విజయ**

**- ప్రధానోపాధ్యాయులు బందనాల క్రాంతి కుమార్**

దంతాలపల్లి ఏప్రిల్01 (సూర్య న్యూస్) మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలతో తన విద్యా నైపుణ్యాన్ని మరోసారి నిరూపించుకుందని సెయింట్ మేరీ స్కూల్ కరస్పాండెంట్ చైర్ పర్సన్ మరియన్న- విజయ, ప్రధానోపాధ్యాయులు క్రాంతి కుమార్ అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూపాఠశాల అద్భుతమైన 100% ఉత్తీర్ణత రేటును సాధించిందిఅని , అనేక మంది విద్యార్థులు అత్యధిక స్కోర్‌లను సాధించారు అత్యుత్తమ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నది మా పాఠశాలని అన్నారు సాధారణ నైపుణ్యం కలిగిన విద్యార్థులు ఉత్తమమైన నైపుణ్యాన్ని అందించి మా అధ్యాపక బృందం విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే విధంగా మంచి ఉత్తీర్ణతను సాధించే విధంగా అనేక నైపుణ్యాలను అందిస్తున్నారని ఆయన తెలియజేశారు ఈ సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించారు - 560 డి . ధనుజయ చారి - 526టి అభిలాష్ - 515జి . తేజ - 508ఈ అద్భుతమైన ఘనతను సాధించడానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది అవిశ్రాంతంగా కృషి చేశారు. నాణ్యమైన విద్య పట్ల పాఠశాల నిబద్ధత మరియు విద్యార్థుల విజయానికి అంకితభావానికి నిజంగా ప్రశంసించదగినది. విద్యార్థుల ప్రమాణాలను మరింత పెంచడానికి, యాజమాన్యం కొత్త వ్యూహాలను ప్రవేశపెట్టిందని తెలియజేశారు వినూత్న బోధనా పద్ధతుల- రెగ్యులర్ అసెస్‌మెంట్‌లు మరియు ఫీడ్‌బ్యాక్,వ్యక్తిగతీకరించిన శ్రద్ధ మరియు మార్గదర్శకత్వం,- మెరుగైన పాఠ్యేతర కార్యకలాపాలుఈ చొరవలు సమగ్ర అభివృద్ధి మరియు విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

# కాంగ్రెస్ పోరాట ఫలితమే దేశవ్యాప్త కులగణన



**-ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మే 1, మేజర్ న్యూస్ (సూర్య):కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితంగానే దేశవ్యాప్త కులగణన అని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్ అన్నారు. జనగణనతో పాటు కులగణన కూడా చేస్తామంటూ కేంద్రప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ నేతల సంబరాలు మిన్నంటాయి. జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు నేతృత్వంలో మిఠాయిలు పంచి సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మురళీ నాయక్ కు శాలువాతో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీసీలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాల కోసం కాంగ్రెస్ కృషి చేస్తుందని అన్నారు దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ బీసీ కుల గణన ద్వారా కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షపాతిగా నిలిచిందన్నారు. భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి సంఘాలు చేసిన పోరాట ఫలితమే దేశవ్యాప్త కులగణన అని అన్నారు విద్య, వైద్య, రాజకీయ, ఉద్యోగ, పదోన్నతుల్లో బీసీలు ఎదుర్కొంటున్న అసమానతలు తొలగుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. అదేవిధంగా బిసిలకు కేంద్రంలో ఒక మంత్రిత్వశాఖను కూడా ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బీసీల భవిష్యత్తుకు బంగారుబాట వేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ఒక విజన్ ద్వారా ముందుకు పోతోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బీసీ నేతలు మాజీ వార్డు కౌన్సిలర్ పోతురాజు, పద్మం ప్రవీణ్, అరేండ్ల వెంకటేశ్వర్లు, గోనె శ్యామ్ రావు, సిరిపురం వీరన్న, మహ్మద్ అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా
### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,



పెద్దవంగర, మే 1, (సూర్య న్యూస్)ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పెద్దవంగర మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పిండి యాకయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యుల మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి, పార్టీ తరపున 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తకు అండగా ఉంటానని, కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. దేశంలో ఏ పార్టీలో లేనటువంటి ప్రతి కార్యకర్తకు ఇన్సూరెన్స్ రెండు లక్షలు ఇస్తున్నటువంటి ఘనత ఒక్క బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, నాయకులు శ్రీరామ్ సుధీర్, రాసాల సమ్మయ్య, యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, తదితరులు ఉన్నారు.

### యాదమ్మ భౌతికాయానికి పూలమాల
### వేసిన తోటకూరి శ్రీనన్న,



పెద్దవంగర, మే 1, (సూర్య న్యూస్)పెద్దవంగర మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన పగిడిపాల యాదమ్మ (79) అనారోగ్యంతో మరణించినందున వారి పార్థివదేహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ పూలమాలవేసి నివాళు లర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రతి ఒక్క కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన రవి, బెల్లంకొండ సాగర్, మధు, గోపాల్, సంపత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమాచారి తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వధించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి మే 01 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల బమ్మెర గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు రంగినేని సత్యనారాయణ రావు కుమార్తె నీరజ మరియు వెంకట్ శంతన్ రావు ల వివాహ వేడుకకి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కటారి పాపారావు,మహేందర్ నాయక్, జోగు గోపి, సురేష్ నాయక్, రమేష్ మరియు తదితరులు ఉన్నారు.

# వడ్డేకొత్తపల్లిలో ఘనంగా సిఐటియు ఆధ్వర్యంలో “మేడే” వేడుకలు,,,

### కార్మిక హక్కుల పోరాట ప్రతిరూపమే కార్మిక దినోత్సవం,
### సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి తడకమల్ల ఐలయ్య,
### కార్మికుల హక్కులను ప్రభుత్వాలు కాపాడాలి,,
### నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి,





పెద్దవంగర, మే 01, (సూర్య న్యూస్ కార్మికుల హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తూ కఠినమైన నిర్ణయాలకు వ్యతిరేకంగా పోరాడి సాధించిన హక్కులను గుర్తు చేసుకుంటూ కార్మికుల దినోత్సవం జరుపుకుంటామని సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి తడకమల్ల ఐలయ్య అన్నారు. గురువారం పెద్దవంగర మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం (మేడే )సందర్భంగా సిఐటియు అధ్యక్షుడు ఒద్ది రామ్మూర్తి జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.అధ్యక్షుడు రామ్మూర్తి, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి తడకమల్ల ఐలయ్య మాట్లాడుతూ కార్మికులంతా మేడే సందర్భంగా సమైక్యతతో కార్మిక, కర్షకుల కోసం చేసిన పోరాటాలను స్మరించుకుంటూ ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.. ప్రభుత్వాలు కార్మికులకు సమాన పనికి సమాన వేతనాన్ని కల్పించట్లేదని, హక్కులను కాలరాస్తున్నాయని, రానున్న రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి వెనుకాడబోమని అన్నారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి మాట్లాడుతూ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలుపుతూ ప్రపంచంలో కార్మికుల 16 గంటల పని దినాన్ని 8 గంటల పని దినంగా మార్చాలని డిమాండ్ చేస్తూ చేసిన పోరాటంలో పోలీసుల కాల్పులకు ఎందరో కార్మికులు బలయ్యారని, ఎన్నో పోరాటాల ఫలితంగా కార్మికుల హక్కులను సాధించుకున్నారని వాటన్నింటినీ గుర్తు చేసుకోవడం కోసమే మే ఒకటో తారీఖున కార్మికుల దినోత్సవం (మే డే) గా జరుపుకుంటారని అన్నారు. ఈ మేడే ను అంతర్జాతీయ కార్మికుల సంఘీభావ దినోత్సవం గా కూడా చెప్పుకోవచ్చని అన్నారు. మేడే రోజున కార్మికులందరూ కార్మికుల ఐక్యతను చాటిచెప్పుతూ కార్మికుల హక్కుల కోసం చేసిన పోరాటాలను గుర్తు చేసుకోవడమే మేడే అని, ప్రతి ఒక్క కార్మికుడు సంఘటితంతో ఉద్యమం చేసినప్పుడు మాత్రమే వారి యొక్క హక్కులను సాధించవచ్చు అని పిలుపునిచ్చారు.పోచంపల్లి సబ్ స్టేషన్ లో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి నాగరాజు మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు.సిఐటియు ప్రధాన కార్యదర్శి మున్నూరు నాగరాజు, ఉపాధ్యక్షుడు బెల్లం వెంకన్న, కార్యవర్గ సభ్యులు సుంచు ఐలమల్లు, స్వర్గం సోమయ్య, గద్దల యాకన్న, కమటం సతీష్, రాజశేఖర్, రవికుమార్, హరీష్, పాషా, చారి, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి



బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్

నెల్లికుదురు మే 1 మేజర్ న్యూస్ (సూర్య)ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేపట్టాలని భారత రాష్ట్ర సమితి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్ డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని బిఆర్ఎస్ బృందం పరిశీలించారు.అనంతరం రమేష్ మాట్లాడుతూ... కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని వెంట వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క ఎండ తీవ్రత మరోపక్క అకాల వర్షంతో రైతన్న దిక్కు తోచని స్థితిలో ఉన్నారని తక్షణమే ప్రభుత్వం కాంటాలు పెట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలు లేమి కనపడుతుందన్నారు. కేంద్రాల వద్ద రేయింబగళ్ళు ఉంటున్న రైతులకు ప్రమాదాలకు గురైతే అధికారులు పట్టించుకోవట్లేదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బత్తిని అజయ్ గౌడ్,ఆకుల మల్లేష్ యాదవ్,నిమ్మకంటి శ్రీనివాస్ తోపాటు రైతులు ఉన్నారు.

# ఫాసిజానికి వ్యతిరేకంగా కార్మిక లోకం ఏకం కావాలి

### సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా



పాలకుర్తి మే 01 మేజర్ న్యూస్ (సూర్య)భారతదేశ ప్రజలు ఫాసిజం గుప్పెట్లో జీవనం సాగించాల్సిన పరిస్థితిలు ఏర్పడ్డాయని, పాసిజాన్ని ఎదుర్కొనేందుకు కార్మిక లోకం ఏకమై ఉద్యమం చేయాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. గురువారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాజీవ్ చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మేడే ప్రాధాన్యతను వివరించారు. భారత పాలకులు 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని విమర్శించారు.12 గంటల నుంచి 16 గంటల వరకు పనిగంటలను పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, కార్మికుల జీవన ఉపాధిని దెబ్బతీస్తూ కనీస వేతనాలు అమలు కాకుండా దుర్మార్గ చర్యలకు పాల్పడుతుందన్నారు. మేడే స్ఫూర్తితో బలమైన ఐక్య ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతోజు రజిత జిల్లా కమిటీ సభ్యులు జీడి సోమయ్య, తాళ్లపల్లి మల్లయ్య, ఏఐసిటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి మహంకాళి శ్రీనివాస్, పార్టీ పాలకుర్తి మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు, నాయకులు గాయాల బాబు, తూర్పాటి సారయ్య, అల్లూరి రవిచంద్ర, పార్టీ కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కలం యోధుల ఆశయాలను కొనసాగిద్దాం..!

-జర్నలిస్టుల హక్కులకై సమిష్టిగా పోరాడుదాం

-పాలకుర్తి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి

చెరిపెల్లి అశోక్ మహర్షి

-పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మే డే సంబరాలు



పాలకుర్తి మే01 మేజర్ న్యూస్ (సూర్య)ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యదర్శి చెరిపెల్లి అశోక్ మహర్షి (ఎస్6 న్యూస్ ) మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను వెలికితీస్తున్న క్రమంలో ప్రభుత్వాల కుట్రలకు బలైపోయిన కలం కార్మికులకు నివాళులర్పిస్తూ కలం కార్మికుల స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. జర్నలిస్టు యోధులు షేక్ బందగీ, ఎన్ కౌంటర్ దశరథ రామ్, గౌరీ లంకేష్, ల ఆశయాలను కొనసాగించాలని కోరారు. కలం కార్మికుల హక్కుల కోసం సమిష్టిగా ఉద్యమించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బండిపెల్లి మధు,ప్రెస్ క్లబ్ కోశాధికారి కొత్తకొండ వాసు,కమ్మగాని నాగన్న,సీనియర్ జర్నలిస్ట్ చిట్యాల మధు,గజ్జి సంతోష్ కుమార్,వన్నాల ధనుంజయ్,అబ్బోజు యాక స్వామి పాల్గొన్నారు.

## 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మోషన్ కాలేజీలో ఉచిత విద్య

మెరిట్ సాధించిన పేద విద్యార్థులను ప్రోత్సహించడమే మోషన్ కాలేజ్ లక్ష్యం

మోషన్ కాలేజ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



హసన్‌పర్తి, మే 1 మేజర్ న్యూస్ (సూర్య).ఇటీవల ప్రకటించిన పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మంచి సువర్ణవకాశం. ఐఐటి, మెడికల్ కోచింగ్ కు దేశంలోనే అగ్రగామి విద్యా సంస్థ అయినా కోటా రాజస్థాన్ మోషన్ ఐఐటి–జేఈఈ, నీట్ జూనియర్ కళాశాల హన్మకొండ నందు విద్యార్థులు అడ్మిషన్ పొంది, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ విద్యార్థినీ, విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐఐటి, మెడికల్ సీట్లను సాధించడమే లక్ష్యంగా హన్మకొండలోని నయీం నగర్ లో కోటా రాజస్థాన్ నుండి ఏర్పడ్డ మోషన్ కాలేజీలో నిష్ణాతులైన అధ్యాపక బృందంతో విద్యార్థినీ, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన జరుగుతుందన్నారు. అదే విధంగా 10వ తరగతిలో మెరిట్ సాధించిన పేద విద్యార్థులను ప్రోత్సహించడమే మోషన్ కాలేజీ లక్ష్యమన్నారు. 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మోషన్ కాలేజీలో ఉచితంగా అడ్మిషన్ ఇస్తామని తెలిపారు. 10వ తరగతిలో 560 మార్కుల పైన సాధించిన విద్యార్థులకు 100 శాతం ఫీజులో రాయితీ, 540 నుండి 560 మార్కులు వస్తే 60 శాతం ఫీజులో రాయితీ ఉంటుందని, 520 నుండి 540 మార్కులు వస్తే 50 శాతం ఫీజులో రాయితీ ఉంటుందని, 500 నుండి 520 మార్కులు వస్తే 25 శాతం ఫీజులో రాయితీ ఉంటుందని, మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు.

# కార్పొరేట్ శక్తులకు రాయితీ లిస్తు కార్మికుల పొట్టగొడుతున్న కేంద్ర ప్రభుత్వం



## మేడే అమరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

నాలుగు లేబర్ కో డ్స్. చట్టాలను వెంటనే రద్దు చేయాలి

పాలకుర్తి మే 01 మేజర్ న్యూస్ (సూర్య)కార్పొరేట్ శక్తులకు రాయితీ లిస్తు కార్మికుల పొట్టగొడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట. అమరవీరుల స్థూపం దగ్గర. ఐలమ్మ స్థూపం దగ్గర. ఐలమ్మ చౌరస్తాలో సిపిఎం సిఐటియు జెండాల ఆవిష్కరించారు.అనంతరం సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో గుడివాడ చౌరస్తా నుండి ఐలమ్మ చౌరస్తా వరకు భారీ ర్యాలీ తీశారు.ఈ సందర్భంగా గూడూరు బమ్మెర,మంచుప్పుల తిరుమలగిరి,ఈరవెన్ను,దర్దల్లి, ముత్తారం గ్రామం తో పాటు వివిధ గ్రామాలలో సిఐటియు సిపిఎం జెండాలను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వంపై మే డే స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. అమెరికా దేశంలో చికాగో పట్టణం హే మార్కెట్లో వేలాది మంది కార్మికులు 16 18 గంటల వద్దని పెద్ద ఎత్తున సమ్మె చేస్తుంటే ఆనాడు ఉన్న పాసవిక ప్రభుత్వం కార్మికులపై కాల్పులు జరిపి వేలాది మంది కార్మికులను పొట్టన పెట్టుకుంది అన్నారు.కార్మికుల రక్తం నుంచి వచ్చిన జెండానే ఎర్రజెండా అని అన్నారు. అమరుల పోరాట ఫలితంగా ఎనిమిది గంటల పని వేళలు వచ్చాయని గుర్తు చేశారు.దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేస్తున్నాయని వారు అన్నారు.కులాల పేరుతో మతాల పేరుతో విభజిస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ఈనెల 20వ తేదీన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని 11 భారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకు పిలుపునిచ్చాయని అన్ని వర్గాల ప్రజలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, ముస్కు ఇంద్రారెడ్డి, సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు, నక్క రవి, ఏం శాంతమ్మ, శ్రీలత, అంబటి సోమయ్య, ఏనుగతల వెంకన్న, కుమార్, పెండ్లి భాస్కర్, తోట రాజు, దండు కృష్ణ, కుక్కల సోమన్న, ధరావతు శ్రీను, పరంజ్యోతి, ఎడ్ల బిక్షపతి, చిక్కుడు మల్లయ్య, నరసయ్య, భారత దేవేందర్, మోకాటి సోమన్న, అమ్మ టి ఆంజనేయులు తో పాటు వివిధ గ్రామాల కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టు గంగిల్ల లింగారెడ్డి



## సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు

ఎల్లాపూర్ లో ఘనంగా లింగారెడ్డి విగ్రహావిష్కరణ

హసన్‌పర్తి, మే 1, మేజర్ న్యూస్ (సూర్య).ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ గంగిల్ల లింగారెడ్డి అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ లో కామ్రేడ్ గంగిల్ల లింగారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి విగ్రహాన్ని తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ.. లింగారెడ్డి జీవితాంతం సీపీఐలో పనిచేసి అందరిలో స్ఫూర్తిని నింపాడన్నారు. నేడు ఎర్రజెండా వైపు ప్రపంచం చూస్తున్నదని అన్నారు. ప్రపంచంలో నేడు నేపాల్, చైనా, క్యూబా, వియత్నాం దేశాలలో కమ్యూనిస్టు రాజ్యం విలసిల్లుతున్నదని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మన దేశంలో కమ్యూనిస్టులకే భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిలిపి వేయాలని, మావోయిస్టులతో చర్చలు జరిపేందుకు ముందుకు రావాలని కోరారు. గతంలో సుదీర్ఘ ఆందోళన చేపట్టి రైతాంగం మోడీ మెడలు వంచిందని, దాంతో రైతుల వ్యతిరేక చట్టాలు వెనక్కి తీసుకున్నారని అన్నారు. నేడుకార్మిక వర్గం సంపద సృష్టిస్తుంటే మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని అన్నారు. వారికి 16 లక్షల కోట్ల రూపాయలను రైటాఫ్ లోన్స్ పేరుతో రద్దు చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ ప్రభుత్వం బలహీన పరుస్తున్నారని, వాటిని కాపాడుకోవాలన్నారు. కాశాయీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సీపీఐ జిల్లా నాయకులు నేదునూరి రాజమౌళి అధ్యక్షత వహించగా సభలో మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, బికేఎంయు జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి, సీనియర్ నాయకులు గోలి రాజిరెడ్డి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఎన్.అశోక్ స్టాలిన్, మద్దెల ఎల్లేష్, తోట బిక్షపతి, అయిప్సో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. శ్రీహరి, మండల కార్యదర్శి మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, పోషకులు, విగ్రహదాత గంగిల్ల భాస్కర్ రెడ్డి, నాయకులు మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్, బొట్టు బిక్షపతి, శాఖ కార్యదర్శి షేక్ బాబు, మర్రి శ్రీనివాస్, కొత్త గట్టు శ్యామ్ సుందర్, గోపు బుచ్చిరెడ్డి,జానకి, నిరూప, రత్నాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రేణికుంట్ల దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం మేడే సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య కామ్రేడ్ గంగిల్ల లింగారెడ్డి విగ్రహం వద్ద సీపీఐ పతాకాన్ని ఎగురవేయగా సీనియర్ నాయకులు గోలి రాజిరెడ్డి సీపీఐ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు.

# రెండో రోజు కొనసాగిన బ్రహ్మోత్సవాలు



శాయంపేట, మే 1 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ శివ మార్కండేయ స్వామి ఆలయంలో శ్రీ ద్వాదశ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు గురువారం రెండో రోజు కొనసాగాయి. భద్రకాళి దేవస్థానం అర్చకులు గణేష్ ఆత్రేయ శర్మ, దుర్గాసాయి శర్మ. ప్రద్యుమ్న శర్మ, అచ్యుత్ శర్మ, సాయి ప్రణీత్ శర్మ. సాయి రాజేష్ శర్మ. దుర్గా ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుత్విగ్వరణం, అగ్ని స్థాపన, జేరీతాడనం. ధ్వజారోహణం, మండల దేవతపూజానం ఎదుర్కోలు కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బాసాని సూర్యప్రకాష్ పద్మ. తెలంగాణ రాష్ట్ర మినిమం వేజేస్ అడ్వైజరీ మెంబర్ బాసాని చంద్రప్రకాష్, బాసాని విశ్వప్రకాష్ శోభ బాసాని జయప్రకాష్, ఆలయ అర్చకులు మార్త రాజ్కుమార్ తాటి రమేష్, చిందం కర్ణాకర్, గ్రామస్థులు బాసాని వెంకటేశ్వర్లు లక్ష్మీనారాయణ సదాశివుడు. చంద్రమౌళి రమేష్ భక్తులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా మేడే ఉత్సవాలు



శాయంపేట, మే 1, మేజర్ న్యూస్ సూర్య: మే డే ను పురస్కరించుకుని మండల కేంద్రంలో తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగరి సాంబయ్య మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1986లో చికాగోలో లోని హే మార్కెట్లో జరిగిన ప్రదర్శన మీ యొక్క మేడే పుట్టుకాని తెలిపారు. భారత స్వాతంత్రం కోసం అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాల రాస్తుందని మండిపడ్డారు. భారత స్వాతంత్ర సాధనలో లేని వాళ్లు ఈరోజు పరిపాలిస్తున్నారని భారత ప్రజల యొక్క హక్కులను రక్తపరుస్తూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను, సంస్థలను వారి తాబే దారులకు పాలకుల అప్పనంగా అప్పగిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థల్లోని పరిశ్రమలకు రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని, అలాంటి పరిశ్రమలను ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వాల అప్పజెప్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీ, బీసీలకు చట్టబద్ధంగా ఉన్న రిజర్వేషన్లను ఈరోజు లేకుండా చేస్తున్నాయని, గత పది సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం ఒక్క భారీ పరిశ్రమ గాని, నీటి ప్రాజెక్టు గానీ, నిరుద్యోగ సమస్యలు తీర్చడంలో విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు 307 వేతనం వచ్చేలా పని చేయించాలి..





**ఉపాధి హామీ పనులను నర్సరీలను పరిశీలించిన ఏపీడి శ్రీనివాసరావు...**

నడికుడ మే 1 మేజర్ న్యూస్ సూర్య:మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేయు కూలీలకు ప్రతిరోజు 307 వేతనం వచ్చేలా పనిచేయించాలని హనుమకొండ జిల్లా అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు అన్నారు. గురువారం నడి కూడ మండలం కౌకొండ. కంటత్మకూర్. గ్రామాలలో ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలకు మరియు పంచాయతీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు తగు సూచనలు ఇచ్చారు. ప్రతి గ్రామంలో 100 మంది తగ్గకుండా ఉపాధి హామీ పనులు చేయించాలని ప్రతి ఒక్కరికి 307 రూపాయలు వేతనం పడేలా పనిచేయించాలి అని అన్నారు. అనంతరం గ్రామాలలో ఉన్న నర్సరీలను పరిశీలించి నర్సరీలలో 100% మొక్కలు బ్రతికి ఉండేలా చర్యలు తీసుకోవాలి అని వర్షాకాలం ప్రారంభం అయ్యే వరకు జర్మినేషన్ పూర్తిస్థాయిలో రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి విమల. మండల ప్రోగ్రాం అధికారి విద్యావతి. ఈసీ రజనీకాంత్. టెక్నికల్ అసిస్టెంట్. లు రాధిక. కుసుమ. స్వప్న. పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు






కమలాపూర్ మే 01 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని హెచ్పీసీఎల్ వద్ద ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శనిగరపు వంశీ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "మే డే" ఒక చారిత్రాత్మక చైతన్య దినం అని అన్నారు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులుంటాయని హెచ్చరించిన పోరాట పటిమ ను ఎప్పటికీ మరచిపోలేమని అన్నారు. 1886 లో చికాగో నగరంలో ఈ వెట్టి చాకిరీ మేం చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాటం చేసి చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలేయడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం అన్నారు. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఇంకా ఎనిమిది గంటలు రిక్రీయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారని కొనియాడారు. 1923లో మొదటిసారి భారతదేశంలో 'మే డే'ను పాటించడం జరిగిందని గుర్తు చేశారు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటినుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైందన్నారు అప్పటినుండి 'మే డే'ను పాటించడం జరుగుతుందని పేర్కొన్నారు. కానీ అసంఘటిత కార్మికవర్గం అన్ని రంగాల్లో వచ్చిందని 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాలకు కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బాలయోగి, ఉపాధ్యక్షులు శనిగరపు పవన్, కోశాధికారి కొయ్యడ అక్షయ్, జాయింట్ సెక్రెటరీ నాగేంద్ర, ఆర్గనైజేషన్ సెక్రటరీ అజిత్, కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, మంద అశోక్, రాజకుమార్, సయ్యద్ అంకుస్, శివశంకర్, వినయ్, సర్వేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు.




కురవి మే 1,మేజర్ న్యూస్ (సూర్య ): సి పి ఎం, సి ఐ టి యు కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ఉత్సవాలను ఊరురా ఘనంగా నిర్వాహించారు. గురువారం ఉమ్మడి కురవి మండలంలో గ్రామాలు సిరోలు, ఉప్పరగూడెం, చింతపల్లి, నల్లెల్ల,కురవి, నేరడ,కందికొండ, సూదనపల్లి, మొద్గులగూడం,లింగ్యతండ (బి) గ్రామాలలో సిపిఎం 16 ,సిఐటియు 15కేంద్రాల్లో అరుణ పథకాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు నల్లపు సుధాకర్ మాట్లాడుతూ1886 సంవత్సరంలో అమెరికా దేశంలో చికాగో నగరంలో కార్మికులు 12 గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ మహెూత్తరమైన ఉద్యమం నిర్వహిస్తున్న క్రమంలో సామ్రాజ్యవాదులు శ్రమదోపిడిదారులు ఉద్యమం చేస్తున్న కార్మికుల పైనతూటాల వర్షం కురిపించి ఎంతో మంది కార్మికులను పొట్టన పెట్టుకున్నారని ఆయన అన్నారు. రక్తపు మడుగులో నేల రాలిన కార్మికుల రక్తంలో తడిసిన చొక్కాని తీసుకొని ఇదే మన జెండా ఎర్రజెండా రక్తపు మడుగులో పుట్టిన జెండాయే ఎర్రజెండా అని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో కార్మికులందరూ ఏకతాటిపైకి వచ్చి ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక కోడ్ లకు నిరసనగా మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పోతిగంటి మల్లయ్య, గంధసిరి శ్రీనివాస్, తగరం తిరుపతి, మాలోత్ కిషన్ నాయక్, కట్ల కృష్ణయ్య, ఆమెడ నాగయ్య, గంధసిరి జ్యోతిబసు, కడియం సత్యం, గండి వెంకన్న,మల్లేష్, కొర్ని రాములు, గంధసిరి పద్మ, భూక్య చందు నాయక్, కొప్పెర రామన్న, గండి వెంకన్న, మల్లేశం, జంగం ఉప్పలయ్య, జక్కుల మల్లయ్య, కొండబత్తుల వెంకన్న, చెలగొల్ల మల్లయ్య,సయ్యద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఎస్ పి ఆర్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం







హసన్‌పర్తి, మే 1, మేజర్ న్యూస్ (సూర్య). పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో హసన్పర్తి మండలం ఎల్లాపూర్ వద్దగల ఎస్.పి.ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించారు. పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ శ్రేణి ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారు. బోధన మాత్రమే కాకుండా నిర్దిష్టమైన నైపుణ్యాల పరిజ్ఞానాన్ని అందిస్తూ, విద్యా విలువలే ప్రధానంగా కొనసాగుతున్న ఎస్పిఆర్ స్కూల్ 16 సంవత్సరాల నుండి 100% ఉత్తీర్ణతతో విజయకేతనం ఎగురవేస్తూ వస్తుంది. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 586 మార్కులతో యు. సాయి శ్రీ, 585 మార్కులతో టీ. ఆనంది, 582 మార్కులతో ఎం. సాయి తక్ష, 581 మార్కులతో కే. రఘువీర్ విజయకేతనం ఎగురవేశారు. పరీక్షకు హాజరైన 275 మంది విద్యార్థులలో 560 కంటే ఎక్కువ మార్కులతో 34 మంది విద్యార్థులు, 550 కన్నా ఎక్కువ మార్కులతో 56 మంది విద్యార్థులు, 500 కంటే ఎక్కువ మార్కులతో 171 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై ప్రతి విద్యార్థి 75 శాతం మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గౌరిశెట్టి జగన్మోహన్ మాట్లాడుతూ.. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ వారికి తోడ్పడు అందించి ప్రత్యేకమైన బోధనా ఊహాలు నిర్దిష్ట ప్రణాళికలు సామాజిక విలువలు ఉండేలా బోధించి విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిన అధ్యాపకులను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శేషగిరిరావు మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యా విధానంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ విద్యార్థులకు సృజనాత్మకతతో కూడిన విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తరగతి గదుల్లో వెనుకబడిన విద్యార్థులకు బృహత్తర పద్ధతుల్లో ప్రణాళికలను రూపొందించి, బోధించడం వలన గణనీయమైన అభివృద్ధిని సాధించినట్లు తెలిపారు.

### మండల వ్యాప్తంగా మేడే వేడుకలు



తరిగొప్పుల మే 1 మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం రోజున కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు హ మాలి సంఘం నాయకులు వివిధ కార్మిక సంఘాలు జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతలు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉన్నప్పుడే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చూపాలని తెలిపారు కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంజయ్య రాజు సంపత్ నరసింహులు రమేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చికాగో అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదాం





మహబూబాబాద్ జిల్లా. మే 1.మేజర్ న్యూస్ సూర్య బయ్యారం:.. మండలంలో సిపిఐ ఎంఎల్ న్యడెమోక్రసీ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా అమరుడు కామ్రేడ్ తుడుం రామన్న స్థూపంపై తుడుం వీరభద్రం, తెలంగాణ అమరవీరుల స్తూపం పై మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి భిక్షం, కాచన పల్లి అమరవీరుల స్థూపం పై కామ్రేడ్ ఊకే పద్మం జెండాల ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశిస్తూ పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ ఊకే పద్మ, రామగిరి బిక్షం లు మాట్లాడుతూ 1886 చికాగో కేంద్రంగా పెట్టుబడిదారీ వర్గం మీద పని గంటల తగ్గింపుపై శ్రామిక వర్గ తిరుగుబాటు సందర్భంగా ఆరుగురు కార్మికుల అమరత్వం చరిత్రలో జెండా ఎరుపెక్కిందని వారన్నారు. నాటినుండి నేటి వరకు కార్మిక వర్గం పోరాడిదినంగా నేడే ను సృష్టించిన నాటి వీర చికాగో కార్మికులకు జోహార్లు అర్పించారు. నేడు బిజెపి ఆర్ఎస్ఎస్ నరేంద్ర మోడీ ఫాసిస్ట్ పాలన కార్మిక హక్కులను నాలుగు లేబర్ కోడలు వివరిస్తూ కార్మికులను కాల రాశారు. రైతంగానే నడ్డి విరిచే నల్ల చట్టాలు వివిధ వర్గాలను శాపంగా మారాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను దేశ సంపదను కారు చౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేషన్ సంస్థలకు చేసి వారి రక్షణ కోసం లాభాలను పెంచుకొనుటకు మోడీ కార్పొరేట్ వ్యక్తులకు ప్రతినిధిగా ఉన్నాడనివారు తీవ్రంగా విమర్శించారు. అధికార మార్పిడి జరిగే 77 ఏళ్ల తర్వాత కూడా దేశంలో కార్మిక వర్గానికి ఉద్యోగ భద్రత లేదు. న్యాయమైన సమస్యలపై పోరాడే ప్రజలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీరనిబంధాన్ని ఉపయోగిస్తూ ఫాసిస్ట్ చర్యలకు కొనసాగిస్తున్నది అర్బన్ నక్సలైట్ పేరుతో ఊపా కేసులు పెడుతుంది. గారి పేరుతో ఆదివాసి గిరిజనులను హత్య చేసి అడవుల నుండి కాలు చేసి ఖనిజ సంపాదన అడవులను కార్పోరేట్ శక్తులకు అప్పగించాలని పుట్టలు చేస్తుంది ఇలాంటి పరిస్థితులలో కార్మికులు, కర్షకులు ,రైతులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలలో అందరూ చికాగో అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్స్ తుడుం వీరభద్రం, నేతకాని రాకేష్ ,ఏపూరి వీరభద్రం, వీరబోయిన ఐలయ్య, సంగన్న ,మునీందర్,నాగేశ్వరరావు, యుగంధర్ ,మహేష్, మంగీలాల్, మురళి, లింగయ్య, చందా అరుణ, సుధాకర్, శేషు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సూర్యచంద్ర పుట్టిన రోజు వేడుకలు..





### వ్యవసాయ మార్కెట్లో అన్నదానం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతా మహాలక్ష్మి...

కేసముద్రం, మే 1:మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్, డాక్టర్ సీతా మహాలక్ష్మి దంపతుల కుమారుడైన సూర్య చంద్ర (సన్నీ) పుట్టిన రోజు సందర్భంగా గురువారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో సూర్య చంద్ర, శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహరాజ్ ట్రస్ట్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అదితిగా మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ సతీమణి సీతా మహాలక్ష్మి హాజరై అన్న దాన కార్యక్రమం ప్రారంభించి కార్మికులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ.. మా కుమారుడైన సూర్య చంద్ర పుట్టిన రోజు సందర్భంగా, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం నేపథ్యంలో కార్మికులకు అన్నదానం చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మీ అందరి ఆశీస్సులు మా కుటుంబం పైన ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్,మార్కెట్ మాజీ చైర్మన్ నీలం దుర్గేష్ ముదిరాజ్ , మాజీ జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి , బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్ , పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్, ముత్యాల శివకుమార్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి , ఇంటికన్నే మాజీ సర్పంచ్ గణపారపు సరిత్ రమేష్, కేసముద్రం (వి) మాజీ సర్పంచ్ ప్రభాకర్ , మాజీ ఎంపీటీసీ కొమ్ము రాహుల్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు తరాల సంపత్, నర్సింగం వెంకటేశ్వర్లు యాదవ్ , అశోక్, వెంకన్న, వాంకుడోత్ తరుణ్ నాయక్, రమేష్, మహిళా నాయకురాల్లు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా మే డే వేడుకలు

నెల్లికుదురుమే1 మేజర్ న్యూస్(సూర్య) పి ఆర్ సి పి టి యు యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను గురువారంఘనంగా నిర్వహించి, మండల అధ్యక్షులు సుదగాని ఉపేందర్ జెండా ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరూ కార్మికులేనని అన్నారు. పి ఆర్ సి పి టి యుసంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం సహకారం అందించిమరింత అభివృద్ధి దిశలో ఎదిగేలా సహాయం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నా

## ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



ఆత్మకూరు ,మే 01, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాలు ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో శ్రీ విఘ్నేశ్వర భవన నిర్మాణ తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షులు మంద రవి ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కార్మికులు లేనిదే ప్రపంచం మనుగడ లేదన్నారు. ఎందరో అమరుల త్యాగాల ఫలితమే నేడు కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్నాము అన్నారు. మేడే స్ఫూర్తిగా కార్మికులంతా సంఘటితం అయి హక్కులను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రీలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## దళిత రత్న అవార్డు గ్రహీత కోర్నేల్ కు ఆత్మకూరులో ఆత్మీయ సన్మానం.



ఆత్మకూరు , మే 01, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నత్తి కోర్నల్ చేసిన సేవలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆయనకు దళిత రత్న అవార్డు హైదరాబాద్ లో బుధవారం అందించింది. ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన కోర్నేల్ మిత్రులు అయా పార్టీల నాయకులు కోర్నేల్ ను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నత్తి కోర్నేల్ మాట్లాడుతూ.. ఈ సన్మానం నాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు .తనను సన్మానించి న ప్రతి ఒక్కరికి ధన్యావాదాలు తెలుపుతూ... ప్రజా సమస్యలపై ఎల్లవేళలా మీ వెన్నంటే ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మాజీ ఎంపీటీసీ పరికరాల వాసు, మాజీ ఉప సర్పంచ్ పాండవుల గోవర్ధన్, మాజీ సర్పంచ్ నాగెలి సామెల్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు భయ్యా కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, బరుపట్ల యుగేందర్ ,ఎమ్మార్పీఎస్ నాయకులు మంద రవి, పెరుమాండ్ల శ్రీనివాస్, మంద చంద్రమోహన్, కోయిల సారంగపాణి, నాగేల్లి కిరణ్ కోయిల లక్ష్మణ్ కోడెపాక కుమార్ యాదవ్ సంఘం నాయకులు కాడబోయిన మొగిలి, స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ మంద రవి, సుధాకర్ జన్ను తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తల కొరివి పెట్టిన కూతురు



తరిగొప్పుల మే ఒకటి మేజర్ న్యూస్ (సూర్య)కూతురే కొడుకా తండ్రికి తలకొరివి పెట్టిన సంఘటన తరిగొప్పుల మండల కేంద్రంలో గురువారం రోజున చోటుచేసుకుంది మండల కేంద్రానికి చెందిన మంద రవి (40 ) అనారోగ్యంతో గురువారం రోజున మృతి చెందగా కొడుకు లేకపోవడంతో పెద్ద కూతురు మహన్య (12) తల కొరివి పట్టింది మృతునికి భార్య స్వాతి చిన్న కూతురు మన్విక ఉన్నారు కూలి నాలి చేసుకుంటూ జీవనం సాగించేవాడు కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడంతో వారి కుటుంబం రోడ్డున పడ్డదని ప్రభుత్వం మరియు దాతలు ముందుకు వచ్చి వారి కుటుంబానికి ఆదుకోవాలని గ్రామస్తులు పోతున్నారు.

# పోనుగోడు లో ఘనంగా మేడే వేడుకలు

గూడూరు మే 1 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని పొనుగోడు గ్రామంలో మిల్లర్ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మిల్లర్ సంఘం అధ్యక్షులు బానోత్ బద్రునాయక్ జెండా ఆవిష్కరణ చేశారు. కార్మికుల కర్షకుల ఐక్యతను నిత్యం చాటుతూ అందరు కలిసికట్టుగా పనిచేస్తూ శ్రమలో కలిసిమెలిసి ఉంటూ సంఘం అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. కష్టాన్ని నమ్ముకుని జీవిస్తున్న శ్రమజీవులను కేంద్ర ప్రభుత్వ రాష్ట్రాలు గుర్తించి ఆదుకోవాలని మిల్లర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో శ్రామికుల పేరు తప్పకుండా ఉండేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు భానోత్ శ్రీనివాస్, కార్యదర్శి మంగ మల్లయ్య, లతోపాటు మాజీ అధ్యక్షులు దాసరి ప్రభాకర్, తేజావత్ నారాయణ, ముదురు రాజయ్య, ముదురు చిన్న రాజయ్య, లతో పాటు బానోత్ ప్రవీణ్, మంగ కుమారస్వామి, శ్రీనివాస్,కాలే రాజు,బానోత్ కిషన్ లతో పాటు మిల్లర్ సంఘం సభ్యులు కార్మికులు కర్షకులు తదితరులు పాల్గొన్నారు. సూర్య



పాటు బానోత్ ప్రవీణ్, మంగ కుమారస్వామి, శ్రీనివాస్,కాలే రాజు,బానోత్ కిషన్ లతో పాటు మిల్లర్ సంఘం సభ్యులు కార్మికులు కర్షకులు తదితరులు పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా కార్మిక సంఘాలకు భవన నిర్మాణం కోసం 150 గజాల స్థలం

## మంజూరు పట్టాను కార్మికులకు అందజేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





కాజీపేట మే 1 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట బాపూజీ నగర్ లో గల పోచమ్మ గుడి కమ్యూనిటీ భవన్లో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో మే డే (కార్మికుల దినోత్సవం) సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. కార్మికుల దినోత్సవం సందర్భంగా ఆటో యూనియన్, ప్రింటర్స్ యూనియన్, ఎలక్ట్రికల్ యూనియన్, భవన నిర్మాణాల యూనియన్ అన్ని రంగాల యూనియన్ల అధ్యక్షులు గౌరవాధ్యక్షులు కార్మిక శ్రామికులు కార్మిక నినాదాల హోరులో ఎమ్మెల్యే నాగిని రాజేందర్ రెడ్డి కార్మికుల జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో 2024 మే డే సందర్భంగా అన్ని కార్మిక సంఘాల అధ్యక్షులు కార్మిక భవనం కోసం వినతి పత్రం అందించడం జరిగింది. ఆనాడు ఇచ్చిన మాటకు కట్టుబడి 2025 మే ఒకటవ తేదీ కార్మికుల దినోత్సవం రోజున కార్మికుల భవనం కోసం 150 గజాల స్థలం మంజూరు పట్టాను కార్మిక సంఘాల నాయకులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ అన్ని రంగాల కార్మికుల భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే నాగిని నాగేందర్ రెడ్డి 150 గజాల స్థలాన్ని మంజూరు చేయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ మరొక 150 గజాల స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఎమ్మార్వో భావ్ సింగ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ, 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అజ్గర్, ఎలక్ట్రీషన్ యూనియన్ అధ్యక్షులు పోగుల జాక్సన్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, పెయింటర్స్ యూనియన్ అధ్యక్షుడు గబ్బెట ఎల్లేష్, ప్రధాన కార్యదర్శి కనకం శివకుమార్, మేస్త్రి సంఘం అధ్యక్షులు ఇమ్మడి బాబు, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, మార్బుల్ యూనియన్ అధ్యక్షులు రఫీ, ప్రధాన కార్యదర్శి భాష చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు షేక్ అస్గర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరుణాకర్ యాదవ్, బొడ్డు రాము, సిఐటియు నాయకులు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ అంకుష్, దువ్వ రాజులు, సిలువేరు విజయభాస్కర్, ఉప శ్రీకాంత్, జరిపోతుల వెంకటేశ్వర్లు, భూశపాక శ్రీనివాస్, పోగుల శ్రీనివాస్, దార్ల రాజకుమార్, మాతంగి స్వామి, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం





కమలాపూర్ మే 01 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలంలోని ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి శ్రీధర్ గురువారం సమ్మర్ క్యాంపు ను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 నుండి 9 వ తరగతి విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్,కాలిగ్రఫి, ఇండోర్ గేమ్స్, బేసిక్ మ్యాథ్స్, మోరల్ ఎడ్యుకేషన్, ఆర్ట్ మరియు క్రాఫ్ట్ వంటి అంశాలలో నిపుణుల చేత మెలకువలు నేర్పుటకై రాష్ట్ర ప్రభుత్వం ఈ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒకటవ తేదీ నుండి 15 వ తారీకు వరకు 15 రోజుల పాటు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి శ్రద్ధతో అన్ని అంశాలలో పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాణి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల, ఏ ఏ పి సి సభ్యురాలు నద్దునూరి రాణి నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, ర్యాకం శ్రీనివాస్, సత్యపాల్, రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## శ్వేతార్క దేవాలయంలో జరిగిన యతీశ్వరుల పూజల్లో పాల్గొన్న కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి





కాజీపేట మే 1 మేజర్ న్యూస్ (సూర్య) స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి స్వామి వారి 27వ వసంతోత్సవాల్లో భాగంగా రెండోవ రోజు పరమాంస పరిద్వాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు విచ్చేశారు. ఈ సందర్భంగా వీరిని దేవాలయ మర్యాదలతో పూర్ణ కలశ మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికిన అర్చకులు. తొలుత అన్ని దేవత మూర్తుల దర్శనం చేసుకుని అనంతరం ప్రధాన దేవాలయంలో అభిషేక క్రతువుని స్వయంగా నిర్వహించారు. అనంతరం పాదుకాపూజ నిర్వహించుకొని భక్తులకు అనుగ్రహ భాషణం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూడా చైర్మన్ ఎనగాల వెంకటరాంరెడ్డి శ్వేతార్క మూల గణపతి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు పాల్గొని శ్వేతార్క గణపతి మెమెంటోను అందుకొని మాధవానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ పూజ కార్యక్రమాల వివరాలు ఉదయం స్వామివారికి క్షీరాన్నము బెల్లం పానకంతో అన్న సూక్త ప్రత్యేక అభిషేకం నిర్వహించడం జరిగింది. మరియు సరస్వతీ దక్షిణామూర్తి హయగ్రీవ మూలమంత్ర పూర్వక విద్యా పాశుపత హెూమము లక్ష్మీనారాయణ స్వామి వారి కళ్యాణ మహెూత్సవము మరియు మహారాజ దర్బార్ సేవ అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు రమాదేవి, సులోచన, శ్రీనమ్మ, కవిత, విజయ, కోటి ఉమారాణి, ఉమాదేవి, అరుణాదేవి, మహేశ్వరి, విజయలక్ష్మి, తుమ్మ శ్రీనివాస్, వరికోల్ సాయి తేజ, మహేష్ రెడ్డి, పాక పవన్ కుమార్ పాక యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొని భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు.

### ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



భీమదేవరపల్లి, మే 01(మేజర్ న్యూస్ సూర్య):శ్రామిక వర్గాల శ్రమకు గుర్తుగా జరుపుకునే అంతర్జాతీయ కార్మిక దినం (మే డే) వేడుకలు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా జరిగాయి. మండలంలోని ముల్కనూరులో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించగా సీపీఐ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదరి శ్రీనివాస్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. శ్రమజీవుల కష్టానికి, చెమట చుక్కకు విలువ, కార్మిక పోరాటానికి దక్కిన ఫలితమే మే డే అని అన్నారు. కార్మిక పోరాట స్ఫూర్తి తో కార్మికులందరూ ఏకతాటిపైకి వచ్చి కార్మిక హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని కొప్పూర్, కొత్తకొండ, వంగర, రాంనగర్ తదితర గ్రామాల్లో ఎర్రజెండాలు రెపరెపలాడాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొంగల రామచంద్రారెడ్డి, ఆదరి రమేష్, కృష్ణారెడ్డి, కుమారస్వామి, సంజీవరెడ్డి, బాలరాజు, తిరుపతి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షపాతి కాంగ్రెస్

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్.

ఆత్మకూరు , మే 01, మేజర్ న్యూస్ (సూర్య):కార్మికుల పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉంటుందని ఆత్మకూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్ అన్నారు. గురువారం కార్మికుల దినోత్సవ సందర్భంగా పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మదాసి శ్రీధర్ ఆదేశానుసారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పరిశుద్ధ కార్మికులకు గ్రామ పంచాయితీలో ఘనంగా శాలువాలతో సన్మానించి పండ్ల పంపిణి చేశారు. అనంతరం సందీప్ మాట్లాడుతూ కార్మికుల కష్టసుఖాల్లో కాంగ్రెస్ పార్టీ ఎళ్లవేళల అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్వేతా,మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు,నాగెల్లి సామెల్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్యా కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి వెంకటేశ్వర్లు,వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖాజా,కిసాన్ సెల్



అధ్యక్షులు రేవూరి జైపాల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కాడబోయిన రమేష్,గ్రామ ప్రధాన కార్యదర్శి అలువాల రవి జిల్లా నాయకులు వడ్డేపల్లి ప్రసాద్,పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# చికాగో అమరుల స్ఫూర్తి తో పోరాడుదాం.




### ఐ ఎఫ్ టీ యూ జిల్లా సహాయ కార్యదర్శి,పసునూరి, రాజమల్లు

### ఇఫ్ట్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే జెండా ఆవిష్కరణ.

కొత్తగూడ, మే 01( మేజర్ న్యూస్ (సూర్య) చికాగో అమరుల స్ఫూర్తితో కార్మికుల హక్కులకై పోరాడుదామని ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం 139వ "మే"డే వేడుకలను (ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కొత్తగూడ మండల కేంద్రంలో, లడాయిగడ్డ, ముస్మి గ్రామ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు.కొత్తగూడ ఎఫ్ సి ఐ గోదాం లో మల్లారెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.స్థానిక ఇఫ్ట్ జెండా గద్దె పై బైక్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు కృష్ణ ఇఫ్ట్ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యూ జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వం మీద రాజిలేని పోరాటాలు చేయాలనీ, పోరాడితే పోయేది ఏమిలేదని, సంగటిత, అసంగటీత రంగం లో కార్మికులు లక్షలాది కార్మికుల కి ఎలాంటి భద్రత,రక్షణ లేకుండా, సరైన వసతి లేకుండా పని చేస్తున్నారని, హమాలీ కార్మికుల సంక్షేమ%శీ% కోసం బోర్డు ఏర్పాటు చేయాలనీ ఇఫ్ట్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఇఫ్ట్ కి ఉన్నది అని, నేడు కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలని రద్దు చేసి కేవలం 4 చట్టం గా మార్చిందని, కార్మికుల హక్కులని కాల రాసిందని, ధనవంతుల కోసం ఫ్యాక్టరీ యాజమాన్యం కోసం కార్మికుల ని కట్టుబానిసగా, ఎట్టి చాకిరీ చేసుకునే చట్టాలని చేసిందని, కార్మికుల సంక్షేమ%శీ% పూర్తి గా మరిచివేసిందని ఆవేదన వ్యక్తం చేసినారు. అందుకే కార్మికులు చీకాగో కార్మికుల ని స్ఫూర్తి గా తీసుకొని పోరాటం చేయాలనీపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు భూక్య రాంసింగ్,బాలు, సాంబయ్య,పి ఓ డబ్ల్యూ నాయకురాలు ఆగబోయిన నర్సక్క,పి వై ఎల్ మండల కార్యదర్శి తాళ్ల పెల్లి ప్రభాకర్, ఆదర్శ గ్రామ పంచాయతీ నాయకులు అయిలబోయిన నరేష్,సాంబయ్య, పాపయ్య, పాణి, పార్టీ నాయకులు బుజ్జి రాములుజామ్లా,రాంధన్,హమాలీ కార్మికులు, బైక్ మెకానిక్ అసోసియేషన్,నాయకులు,ట్రాక్టర్ యూనియన్ నాయకులు ఇద్దం రాజు, పిట్టల జగదీశ్,యాకంభ్రం, రాజు,ప్రభాకర్,సంజీవ రావు, సాగర్,కుసవెంకటయ్య,హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చికాగో పోరాట స్ఫూర్తితో కార్మికులమంతా హక్కుల కోసం పోరాడుదాం




### కార్మిక హక్కుల సాధన కోసం ఎర్రజెండా నిరంతరం పోరాడుతుంది

### ఘనంగా మండల వ్యాప్తంగా మే డే వేడుకలు

దేవరుప్పుల మే 01 మేజర్ న్యూస్ (సూర్య):మే డేను స్ఫూర్తిగా తీసుకుని కార్మికులందరూ చైతన్యం కావాలని బి.ఎన్.ఆర్.కె.ఎస్, సిఐటియు, సిపిఐ(ఎం), సిపిఐ, ఏఐటీయూసీ వివిధ కార్మిక సంఘాల నాయకులు ఘనంగా మేడే ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో ఎర్రజెండాలను ఎగరవేసి మేడే వర్ధిల్లాలని నినాదాలు చేశారు. మేడే పోరాట స్ఫూర్తితో సమిష్టిగా మతోన్మాద రాజకీయాలను అడ్డు కుందామని పిలుపునిచ్చారు. ఎర్రజెండాతోనే కార్మికుల బడుగు బలిహీన వర్గాల హక్కుల పరిరక్షణ సాధ్యమని అన్నారు. మేడే ఉత్సవాలలో ఎర్రజెండాను జెండాను ఆవిష్కరించిన వారు మండల కేంద్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ బిఎన్ఆర్ కేఎస్ మండల అధ్యక్షులు చింత యాకయ్య, సిఐటియు హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు కారుపోతుల శ్రీను సిపిఐ (ఎం) నాయకులు చింత మైసయ్య, సీతారాంపురంలో బస్వ రామచందర్ నీర్మాల లో ఇంటి వెంకటరెడ్డి సింగరాజుపల్లి లో రాపాక రంగయ్య రామరాజుపల్లి లో కొప్పుల ఉప్పలయ్య కడవెండిలో బత్తిని వెంకన్న వివిధ కార్మిక సంఘాలకు చెందిన నాయకులు జెండా ఆవిష్కరించారు. కార్మికుల హక్కుల సాధన కోసం ప్రతీఒక్కరు తమ వంతు కృషి చేయాలన్నారు. కార్మికులు చాలిచాలని వేతనాలతో కాలం వెల్లదీస్తున్నారు. ప్రతీ కార్మికునికి ప్రభుత్వ పరంగా రావాల్సిన అన్ని లాభాలను సమకూర్చాలని కోరారు. మేడే ఉత్సవాలలో వ్యాపారస్తులు శ్రీకాంత్ రెడ్డి జక్కుల కుమార్ బెల్దే రాము చంద్ర ప్రకాష్ వివిధ కార్మిక సంఘాలకు చెందిన నాయకులు చింత ఇస్తారి జోగు రామచంద్రు రమేష్ చింత నాగేష్ కారుపోతుల శ్రీను చింత పరశురాములు ఉప్పుల రాములు దండేంపల్లి సోమేశ్ హమాలీ కార్మిక సంఘం తాపీ మేస్త్రీల సంఘం గ్రామపంచాయతీ కార్మికుల సంఘం ఆటో యూనియన్ డ్రైవర్స్ సంఘం వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వంగాల యాదయ్య మరణం పార్టీకి తీరని లోటు





**పార్థివదేహానికి నివాళులు కుటుంబ సభ్యులకు పరామర్శ**

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

దేవరుప్పుల మే 01 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని ధర్మపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వంగాల యాదయ్య బుధవారం హఠాత్ మరణం చెందాడనే విషయాన్ని తెలుసుకుని గురువారం వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వంగాల యాదయ్య బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మేనమామ. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ యాదయ్య మరణం పార్టీకి తీరనిలోటని వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ వారి కుటుంబాన్ని ఆదుకుంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మాజీ ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధారావత్ రామ్ సింగ్ నాయక్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ సీనియర్ నాయకులు జోగు సోమనరసయ్య సీనియర్ పాత్రికేయులు ఈటూరి విజయ్ కుమార్ నల్ల లక్ష్మీపతి తాటిపల్లి మహేష్ భాషిపాక అబ్బయ్య గండిపల్లి యాకయ్య ఇరుకుల సతీష్ చింత పరశురాములు దాట్ల యాకన్న దౌపాటి అనిల్ గాదరి శ్రీకాంత్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దముప్పారం లో కొడవలి మెడకు తాకి వ్యక్తి మృతి

**మృతదేహముతో ఆందోళన దిగిన కుటుంబ సభ్యులు**

**- అవాంఛనీయ సంఘటన జరగకుండా**

**సిఐ,ఎస్ఐ రాజు పోలీస్ బృందం**



దంతాలపల్లి మే 01 (సూర్య న్యూస్) మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటలో గెలలు కోయడానికి తీసుకువెళ్తున్న కొడవలి ద్విచక్ర వాహనంపై పెళ్లి దామోదర్ పెద్ద ముప్పారం చందన వ్యక్తి తీసుకెళు తుండగా,బానోత్ రమేష్(35) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తుడడంతో ఆ కొడవలి మెడ భాగంలో బలంగా తాకడంతో తీవ్రంగా రక్త స్రవం జరిగి వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన గురువారం సాయంత్రం పెద్ద ముప్పారం లో చోటుచేసుకుంది, మృతుడు వివరాల్లోకి వెళితే, మృతి చెందిన వ్యక్తిది తుంగతుర్తి మండలం ఏనేకుంట తండాకు చెందిన వ్యక్తిగా తెలిపారు, అమృతదేహంను పెళ్లి దామోదర్ ఇంటి ముందు వేసి ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు హుటాహుటిని అక్కడికి చేరుకున్న దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు తొర్రూర్ సిఐ సముదాయించే ప్రయత్నం చేస్తున్నారు, పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మహబూబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలియజేశారు, మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేసారు,

# కాటమరాజు గంగాదేవి కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి ఎర్రబెల్లికి ఆహ్వానం



దేవరుప్పుల మే01 మేజర్న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో మే 3వ, 4వ తేదీలలో జరగనున్న కాటమరాజు గంగాదేవి కళ్యాణ మహోత్సవానికి మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఆహ్వాన పత్రికను అందజేసిన కడవెండి పెద్దగొల్ల సుడిగెల కొమురయ్య సారిగొల్ల తోటకూరి మల్లయ్య కుల అధ్యక్షులు మరసాని శ్రీనివాస్ సుడిగెల హనుమంతు ఉడత రాజకుమార్ నక్క కొమురయ్య జిట్టే కొమురయ్య సుడిగెల స్వామి కడవెండి బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్ సులుగూరి మహేష్ మల్లికార్జున యాదవ సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు. ఈ సందర్భంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ నాయకులు భాషిపాక అబ్బయ్య దాట్ల యాకన్న యాకు నాయక్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పూసల కులస్తుల మండల కమిటీ ఎన్నిక



భీమదేవరపల్లి, మే 01(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో పూసల కులస్తుల మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. పూసల కులస్తుల మండల కమిటీ అధ్యక్షులుగా కోల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి సంపత్ తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా ముదరకోల ఐలయ్య, ఉపాధ్యక్షులుగా ముదరకోల సురేందర్, సంయుక్త కార్యదర్శిగా కోల సదానందం, ఆర్గనైజర్ సెక్రెటరీ కోల చందు, కోశాధికారిగా రాము ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు గౌరవ అధ్యక్షులు కోల వెంకటాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి పన్నీరు రాజశేఖర్ శుభాకాంక్షలు తెలిపారు. పూసల కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన అధ్యక్షులు కోల రమేష్ అన్నారు. ఇందులో కమిటీ సభ్యులు రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రామిక శక్తి అవార్డు అందుకున్న సికిందర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 1,మేజర్ న్యూస్ (సూర్య):ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా విద్యుత్ శాఖ నుండి శ్రామిక శక్తి అవార్డుకు ఎంపికైన ఐఎన్టి యుసి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ధరావత్ సికిందర్ కు హైదరాబాద్ గాంధీ భవన్ లో నిర్వహించిన మేడే వేడుకల్లో శ్రామిక శక్తి అవార్డును కాంగ్రెస్ సీనియర్ నేత, పీసీసీ మాజీ అధ్యక్షులు హనుమంతరావు అందజేశారు. మహబూబాబాద్ జిల్లా పెద్దముప్పారం సబ్ స్టేషన్ లో ఆర్టిజన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శ్రామిక శక్తి అవార్డు ఇప్పించిన తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీధర్,మహేందర్ రెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ట్రాక్టర్ లో తరలిస్తున్న గడ్డి దగ్ధం.



కురవి మే 1,మేజర్ న్యూస్ (సూర్య ): ట్రాక్టర్ లో తరలిస్తున్న గడ్డి దగ్ధమైన సంఘటన గురువారం కురవి మండలం మోద్గులగూడెంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు వల్లపు వీరన్న పశుగ్రాసం కై వరిగడ్డి ని తన వ్యవసాయ బావి దగ్గర నుండి ట్రాక్టర్ లో ఇంటికి తరలిస్తుండగా మార్గ మద్యం లో విద్యుత్ వైర్లు తాకి ట్రాక్టర్ లో ఉన్న గడ్డికి ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. డ్రైవర్ అప్రమత్తమై ట్రాక్టర్ ను ఊరి చివరకు తరలించి కాలుతున్న గడ్డిని అన్లోడ్ చేయడం తో ట్రాక్టర్ కు ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఈఘటనలో విద్యుత్ తీగలు తాకి గడ్డి పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. బాధిత రైతు విలపిస్తూ సుమారు 20వేల రూపాయల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని కోరారు.